## దళిత బంధు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి



జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా

16లో..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం17, నవంబర్, 2022 16 పేజీలు





వివరాలు 2 లో..

సీఎం కేసిఆర్ హామితో సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో జోష్

ఆశావాహుల దారెటో..?

ఓరుగల్లు గులాబి పార్టీలో రసవత్తర చర్చ

పలువురు ఎమ్మెల్యేలపై ప్రజల్లో అసంతృప్తి

# హమ్మయ్య మా స్థానాలు పదిలం!

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్రంలో రాభోయే 2023 శాసన సభ ఎన్నికల్లో కొంత గులాబీ ఎమ్మెల్యేల సిట్టింగ్ స్థానాలలో ఉన్న ఎమ్మెల్యేలకు టిక్కెట్లు దక్కవని కొత్తవారికి అవకాశం కల్పించాలన్నా పీకే లాంటి సర్వేలను గులాబి బాస్ పరిగణలోకి తీసుకుంటున్నారన్న చర్చ గత కొంత కాలంగా జరుగుతున్న విషయం విధితమే. చారిత్రాత్మకమైన ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో సగానికి 12 ఎమ్మెల్యేలను మారుస్తారన్నా ప్రచారం ఉండటంతో తెలంగాణ ఉద్యమం సమయం నుండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ఎలాంటి పదవులు ఆశించకుండా ఉన్న తెలంగాణ ఉద్యమ నేతలు కొందరు తమకు ఆయా స్థానాలపై ఆశలు పెట్టుకున్నారు.

# గంజాయితో బాల్యం బలి



నిఘా వైఫల్యం బాల్యాన్ని కబలిస్తున్న గంజాయి?

మార్గం చూపుతున్న యూటూబ్

పంచర్లువెయ్యడాని ఉపయోగించే బోనాపిక్స్‌తో మత్తులోకి జారుతున్న యువత, విద్యార్థులు

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్: పోలీస్ నిఘా ఉన్నప్పటికీ జిల్లాలోకి మత్తు పదార్థాలు వస్తూనే ఉన్నాయి. ప్రదానంగా గంజాయి సరఫరా అవుతుంది. ఇప్పటికే జిల్లాలో పోలీసులు ప్రత్యేక నిఘాపెట్టి పట్టుకుంటూనే ఉన్నా ఏదో ఒక మార్గంలో సరఫరా జరుగుతూనే విద్యార్థుల చేతికి చిక్కుతున్నదనే ప్రచారం .

2లో..



## 98 శాతం పూర్తయిన పోడు భూముల సర్వే

9 లో..

ములుగు, ప్రభాతవార్త రాష్ట్రంలోనే అత్యధికంగా ములుగు జిల్లాలో పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని రైతుల నుండి దరఖాస్తులు రావడంతో గత నెల రోజులుగా గ్రామాలలో చేపట్టిన పోడు భూముల సర్వే 98 శాతం పూర్తయిందని ఆయన జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆయన పాత్రికేయుల సమావేశంలో వివరించారు.



16లో..

## జన్ జాతీయ గౌరవ దివస్‌ను వీక్షించిన పీవో

## కదిలిన అధికార యంత్రాంగం

నల్లబెల్లి, ప్రభాతవార్త:
బుదవారం వార్త పత్రికలో ప్రచరితమైన ఓ పక్క అభివృద్ధి పనులు మరోపక్క రోడ్ల విద్వంసం అనే కథనానికి స్పందించిన సంబంధిత రోడ్లు భవనాల శాఖ పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు



ఓపక్క అభివృద్ధి పనులు మరోపక్క రోడ్లు విధ్వంసం

16లో..

వార్త కథనానికి స్పందన

# హమ్మయ్యా మా స్థానాలు పదిలం!

(మొదటి పేజీ తరువాయి..)

కాగా ఈ నెల 15న హైదరాబాద్‌లో జరిగిన టిఆర్ఎస్ఎల్పి మంత్రులు, ఎమ్మెల్యేల పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో గులాబీబాస్ సీఎం కేసిఆర్ ముందస్తు ఎన్నికలకు పోతారన్న ఊహాగానాల నేపథ్యంలో చెక్కుపెట్టడంతో పాటు సిట్టింగులకు మళ్లి టిక్కెట్ల కేటాయింపు అని ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో ప్రజల్లోనే ఉండాలని ప్రకటన చేయడం హామి ఇవ్వడంతో ఓరుగల్లు జిల్లాలో సగం మంది ఎమ్మెల్యేలు సీఎం హామితో ఊపిరి పీల్చుకున్నారు. ముఖ్యంగా జిల్లాలోని మహబూబాబాద్, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ, వరంగల్ తూర్పు, భూపాలపల్లి నియోజకవర్గాల ఎమ్మెల్యేల్లో సీఎం ప్రకటణతో జోష్‌అలుముకోగా ఆయా స్థానాలకోసం ఎదురుచూస్తున్న ఆశావాహులైన గులాభి సీనియర్ నేతల్లో నిరాశ అలుముకుంది. కాగా సీఎం కేసిఆర్ ప్రకటణతో తాము గులాభి పార్టీలోనే కొనసాగాలా లేకా బిజెపి, కాంగ్రెస్ పార్టీలో చేరి తమ భవిష్యత్‌ను పర్యవేక్షించుకోవాలా అనే సందేహంలో పదుల సంఖ్యలో గులాబి సీనియర్ నేతలు ఉన్నారు. కాగా 2014, 2018 జరిగిన శాసన సభ ఎన్నికల్లో రెండు పర్యాయాలు గెలిచిన ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలపై ప్రజల్లో అసంతృప్తి ఉండటమే కాకుండా నియోజకవర్గాల అభివృద్ధి పూర్తి దృష్టిని సారించకుండా కాంట్రాక్టులు రియల్ ఎస్టేట్ దందాలకు తెరలేపి తన అనుచరులతో అక్రమ సంపాదనే ద్యేయంగా పనిచేస్తున్నారన్న విమర్శలను సైతం ఎదుర్కోవడమే కాకుండా సొంత ప్రయోజనాలకే అత్యధిక ప్రాముఖ్యతను ఇస్తున్నారన్న వాధనలు లేకపోలేదు. కొందరు ఎమ్మెల్యేలు వ్యక్తిగత బలహీణతలతో పాటు మాటల్లో దురుసు ప్రవర్తన అవలంభిస్తూ ప్రతి సారి వార్తల్లోకి ఎక్కడం చర్చనీయాంశం కావడం విశేషం. తెలంగాణలో కమలం, కాంగ్రెస్ పార్టీని చెక్ పెట్టడానికి వలసలను నివారించడానికి మాత్రమే సీఎం కేసిఆర్ వ్యూహాత్మకంగా ప్రకటణ చేశారా...? లేదా నిజంగానే పై ప్రకటన చేశారా అన్న చర్చ కూడా ఓరుగల్లు గులాభి శిబిరంలో చర్చ జోరందుకుంది. రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు ఆశించిన నేతలు గులాభి పార్టీలో ఉంటారా? లేదా ఇతర పార్టీలకు వలుసలు కడుతారా వేచి చూడాల్సిందే.

# గంజాయితో బాల్యం బలి

(మొదటి పేజీ తరువాయి..)

ఆయా పాఠశాలల ఉపాద్యాయులు తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడం లేదనే ప్రచారం ఉంది. అయితే సరిహద్దు రాష్ట్రం నుండి పాల్వంచ మీదుగా ఇల్లందుకు వచ్చి అక్కడి నుండి అటవీ మార్గం ద్వారా చేరవల్సిన చోటికి తరలించి బారిగా డబ్బులు సంపాదిస్తూ యువతను మత్తులో ముంచుతున్నారనే ప్రచారం ఉంది. ఇటీవలనే బయ్యారం మండలంలోని రెడ్యాతండాకు చెందిన ఇద్దరు గంజాయిని తరలిస్తుండగా బయ్యారం పోలీసులు పట్టుకున్న విషయం విదితమే. గతంలో చతీష్‌గడ్ నుండి వరంగల్‌కు ఆటోలో 10లక్షల గంజాయిని తరలిస్తుండగా బయ్యారం పోలీసులు కొత్తపేట వద్ద పట్టుకున్న విషయం విదితమే. జిల్లాలోకి గంజాయి రవాణా జరుతుందనేది వాస్తం. అందుకు జిల్లా పోలీసులు పట్టుకున్న గంజాయే సజీవ సాక్ష్యం. ఇప్పటివరకు యువతచేతికే గంజాయి అందుతందనేది ఉండగా ఇప్పుడు చదువుకునే బడిపిల్లను కూడా కభళిస్తుందనే ప్రచారం తల్లిదండ్రులను భయాందోళనలకు గురిచేస్తుంది. గతంలో ఎక్కడో హైదరాబాద్‌లోని పాఠశాలల్లో చదివే విద్యార్థులకు డ్రగ్స్ అలవాటు చేసి వారికి చాకెలట్లు, ఇతర మార్గాలలో సరఫరా చేసిన విషయం నాడు వెలుగులోకి వచ్చినప్పుడు ఎక్కడో రాష్ట్ర రాజదాని అనుకుని పెద్దగా గ్రామీణ ప్రాంతాలలోని పిల్లలు తల్లిదండ్రుల పట్టించుకోలేదు నాడు ప్రభుత్వం కూడా హడాఉడి చేసిందే తప్ప కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్న చర్యలు లేవనే విమర్శలు ఉన్నాయి. అయితే ఇటీవల అనేకమంది యువత మద్యం మత్తుతోపాటు గంజాయి మత్తుకు కూడా బానిసలు అవుతున్నారని, సాయంత్రం అయితే యువత ఊరుబయట అడ్డాలు ఏర్పాటు చేసుకుని మద్యంతో పాటు గంజాయితో జల్సాచేస్తూ చెడిపోతున్నారు. ప్రభుత్వానికేమో ఎంతమందు తాగితే అంత ఆదాయం వస్తుంది కాబట్టి అక్రమంగా ఊరుబయట 24 గంటలూ బెల్టుషాపులు తెరిచే ఉన్నా ఎందుకని పోలీసులు ప్రశ్నించరు. అబ్కారి అడగదు వారికి కావాల్సింది మందు ఎక్కువగా అమ్ముడు పోవాలి కాబట్టి అనధికారికంగా వారికి లైసెన్స్‌లు ఇచ్చినట్లుగానే ఉంది. చివరికి ఈ మత్తుకు చదుకుని ఉన్నతంగా ఎదగాల్సిన చిన్నారులు కూడా మత్తుకు బానిసగా మారుతున్నారని మత్తులో గ్రూపులుగా ఏర్పడి ఘర్షణలు పడుతున్నారు. గతంలో గంజాయితో పాటు మద్యం మత్తుకు బానిసగా మారి రోజు తల్లిదండ్రులను డబ్బులకోసం వేదించడం కొడుకు కోసం ఉన్నఆస్తిని అమ్మికూడా ఇవ్వడం ఆస్తి మొత్తం కొడుకు దురలవాటుకే అయిపోగా, ఇక తల్లిదండ్రు వద్ద ఏమి లేక పోవడంతో ఎక్కడో ఒకచోట అప్పుచేసి తేవాలని వత్తిడి తేవడం తల్లిదండ్రుల తమ వద్ద ఏమిలేదని ఉన్నది అంతా నీకే ఇచ్చామని చెప్పడంతో కొడుకు చివరికి తండ్రిని గొడలితో నరకేందుకు ప్రయత్నించగా తండ్రి తప్పించుకున్నాడు. మత్తుకు బానిసై తండ్రినే చంపడానికి ప్రయత్నించిన కొడుకును చివరికి కన్నతండ్రే కొడుకుని చంపాల్సి వచ్చింది. అంటే గంజాయి మత్తు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు ఈ సంఘటన బయ్యారం మండల కేంద్రంలో జరిగింది. తల్లింద్రులు కూడా నాకొడుకుకు ఎన్ని మార్కులు వస్తున్నాయని చూడటమే తప్ప ఎంత సంస్కారవంతగా ఉంటున్నాడు అనేది తల్లిదండ్రులు పట్టించుకునే స్థితిలో ఉన్నట్లుగా కనిపించడం లేదు. ఇక నుండి నిరంతరం రోజువారిగా పిల్లల బ్యాగులను తనిఖీలు చేయడం ఎవరితో స్నేహం చేస్తున్నాడు, సెలవురోజున అటల పేరుతో ఎక్కడకు వెల్తున్నారు, ఏం చేస్తున్నారు అనేదానిపై తల్లిదండ్రుల నిఘా అవసరం. ఎందుకైన మంచిది ముందస్తుగా అన్ని పాఠశాలల్లో మత్తువల్లజరిగే అనార్థాలు భవిష్యత్తుపై దాని ప్రభావం ఎలా ఉంటుంది అనే దానిదో పాటు గతంలో జరిగిన సంఘటనలు కూడా పిల్లల దృష్టికి తీసుకుపోయి చెడువైపు కాకుండా ఉన్నతంగా ఎదగటానికి అనుకూలంగా కౌన్సిలింగ్ చెయ్యడం మంచింది. సెల్‌పోన్ ఉంటే యూటూబ్‌లోకి వెళ్లితే ఈ మత్తుకు సంబందించిన అన్ని విషయాలు ఏలా వాడాలి అనేదికూడా తెలుసుకుని దానిని కూడా ఆచరిస్తున్నారని తెలుస్తుంది. మత్తుకు విద్యార్థులు యూట్యూబ్‌లో చూసి బోనాపిక్స్ అనేది పంచర్లువెయ్యడాని ఉపయోగిస్తారు. కానిఇందులోకూడా మత్తుందని యూట్యూబ్‌ద్వారా గుర్తించిన కొందరు దీనిని ఉపయోగిస్తున్నారు. ఎలా ఉపయోగించాలో ఇందులో ఉంటుంది దీనిని విద్యార్థులు పాలోఅవుతున్నారు. వీరికి కొందరు బైయటివారి సహకారం కూడా ఉండి ఉంటుంది, దీనిని తయారు చేసే విదానం కూడా పాల్తీన్ కవర్లలో ఈ మత్తును వేసి దానికి చిన్నరంధ్రం చేసి అందులోనుండి పీల్చుకుని మత్తులోకి పోతున్నారని ఇంకా ఈమత్తుకు ఎంతమేరకు గంజాయిని ఉపయోగిస్తున్నారో లేదో తెలియదు. ఇంక బాటిళ్లలో ఉప్పు నిమ్మరసంలో గంజాయి అనేది యువతవాడుతున్నారనే ప్రచారం ఉంది. ఏది ఏమైనప్పటికి పోలీసులతో పాటు పిల్లల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రమాదంలో పత్రిక స్వేచ్ఛ

**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం:**



పత్రిక స్వేచ్ఛ దేశ వ్యాప్తంగా ప్రమాదకర పరిస్థితిని ఎదుర్కొంటుందని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రామ్‌నారాయణ అన్నారు. జాతీయ పత్రిక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లోజరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఆ సంఘం జిల్లా, నగర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు అధ్యఓతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మారిన పరిస్థితిలో పత్రికల్లో ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టుల వృత్తి పెను సవాళ్ళను ఎదుర్కొంటుందన్నారు. దేశంలో సుమారు 45 మంది జర్నలిస్టులు హత్యకు గురయ్యారని పేర్కొన్నారు. అదే విధంగా రెండు వేలకు పైగా జర్నలిస్టులు జైళ్ళకు వెళ్లారని ఆయన పేర్కొన్నారు. సరైన జీతాలు లేవు, ఉద్యోగ భద్రతా లేదు. మరోవైపు దాడులు ఇలా అనేక సమస్యల వలయంలో నేడు జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాములా కొనసాగుతుందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా పత్రిక యాజమాన్యాల మారిన విధానాలతో పాత్రికేయులు అనివార్యం గా సుడిగుండంలోకి నెట్టబడుతున్నారని, ఈదగలిగినవారు మాత్రమే అందులోంచి బయటపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. దేశ స్వాతంత్రానికి ముందే స్థాపించిన బెంగాల్ గెజిట్ పత్రిక నుంచి మొదలు తెలగు నాట వెలువడిన గోల్కొండ, ఆంధ్ర పత్రికల నాటి పరిస్థితులు, ఆనాటి నుంచి ఈ నాటి వరకు కొనసాగుతున్న మార్పులపై రామ్‌నారాయన పలు ఆంశాలను ప్రస్తావించారు. దేశ వ్యాప్తంఅ సుమారు 4 నుంచి 5 లక్షల మంది జర్నలిస్టు వృత్తిలో ఉన్నారని ఆయన తెలిపారు. ఇన్ని ఒడిదుడుకుల మధ్య జర్నలిస్టులు తమ వృత్తిలో కొనసాగుతున్నారని, ఈ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. విశ్వసనీయత ప్రామాణికంగా జర్నలిస్టులు వార్తలు రాయలని, అటువంటి జర్నలిజమే దీర్ఘకాలం ఆదరణ పొందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రెస్ కౌన్సిల్ ఏర్పడిన నవంబర్ 16ను జాతీయ పత్రిక దినోత్సవంగా జరుపుకుంటామని రామ్‌నారాయణ పేర్కొన్నారు. సీనియర్ పాత్రికేయులు భవాని సింగ్, కట్టెకోట చిన్న నరసయ్యలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకటరావు, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, ఉషోదయం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మాటేటి వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దీన్, నాయకులు నామ పురుషోత్తం తదితరులు ప్రసంగిం చారు. కాగా అప్పారావు, కమటం శ్రీనివాస్, రాయల బసవేశ్వరరావు, జనార్ధనాచారి, దూరదర్శన్ రమేష్, నారాయణరావు, మణికుమార్ పాల్గొన్నారు.

# బాలోత్సవ్‌లో రెజొనెన్స్ విద్యార్థిని ప్రతిభ




**విద్యావిభాగం ఖమ్మం, నవంబర్ 16 ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలోని శ్రీనగర్‌కాలనీలో గల రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్ విద్యార్థిని కుమారి నెల్లూరి సంధ్యశ్రీ మధిరలో రామభక్త సీతయ్య కళాపరిషత్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి మధిర బాలోత్సవ్ -22లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి పేరిణి నృత్యం జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించించింది. ఈ సందర్భంగా స్కూల్‌లో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని పేరిణి నృత్యంలో ప్రతిభ చూపిన కుమారి నెల్లూరి సంధ్యశ్రీని అభినందించి, ఆశీర్వదించారు.

బాలోత్సవంలో తన ప్రతిభు చూపి ప్రథమ బహుమతి సాధిచడం తమకెంతో ఆనందాన్ని కలిగింపజేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# 20న గౌడ సంఘం వన సమారాధన



**కార్పొరేషన్, నవంబర్ 16 ప్రభాతవార్త:**

కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 20న ఆదివారం గొల్లగూడెం రోడ్ బృందావన కాలనీ పక్కన గల పొదిల వారి మామిడి తోటలో గౌడ సంఘం వన భోజనలు నిర్వహిస్తున్నారని, ఉదయం నుండి పలు సాంస్కతిక కార్యక్రమాలు ఉంటాయని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు వి.శ్రీనివాసగౌడ్, పువ్వాడ అజయ్‌కుమార్‌లు పాల్గొంటారని తెలిపారు.

ఈ వన సమారాధనకు గౌడ కులస్థులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని వెంకన్న, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నరసయ్యగౌడ్‌లు తెలిపారు.

జిల్లా గౌరవ సలహాదారులు బోడపట్ల వెంకన్నగౌడ్, గౌరవ సలహాదారులు ఉడుగు శ్రీనివాసరావు, వడ్డెబోయిన నరసింహారావు, జిల్లా కోశాధికారి బొలిగాని శ్రీనివాసరావు, పాపన్న గౌడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్యగౌడ్, సుడా డైరెక్టర్ కోసూరి రమేష్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు మార్కం లింగయ్య గౌడ్, తాళ్లపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

# 20,21,22వ తేదీలలో మెగా వాలీబాల్ టోర్నమెంట్

**చర్ల, ప్రభాతవార్త :**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో చర్ల పోలీసు స్టేషన్ నందు ఈ నెల 20,21,22 తేదీలలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించబడునని సీ.ఐ బి.అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ టోర్నమెంట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలను టోర్నమెంట్ గెలుపొందిన విధానం బట్టి ఎంపిక చేస్తారని, వారికి బహుమతులు కలవని తెలియజేశారు. ముఖ్యఅతిథులుగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్ .జీ, సిఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్‌ధర్, అడిషనల్ (ఆపరేషన్) కొత్తగూడెం సాయిమనోహర్, భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌లు పాల్గొననున్నారని అన్నారు.

ఎస్సైలు ఏ.రాజువర్మ, టి.వెంకట ప్పయ్యలు పర్యవేక్షిస్తారని, క్రీడాకారులందరికి ఉచిత భోజన సౌకర్యం కలదని తెలియజేశారు.

## ఎమ్మెల్యేపై దాడి చేయడం అమానుషం



చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త

మానకొండూరు ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్, గాయకుడైన రసమయి బాలకిషన్‌పై దాడి చేయడం అమానుషమని కవి గాయకుడు పడిదెం రాజేందర్ అన్నారు. ఎమ్మెల్యే బాలకిషన్‌పై జరిగిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో బుదవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నాటి నుండి నేటి వరకు ప్రజాప్రతినిధులుగా గెలుపొందినప్పటికి రసమయి ఎప్పుడు ప్రజల వెన్నంటే ఉంటారన్నారు. అలాంటి వ్యక్తి కాన్వాయినపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. కావాలనే వ్యక్తిగతంగా కక్ష పెట్టుకొని కొంత మంది దుండుగులు ఈ దాడికి పాల్పడ్డారని దీనిపై పోలీసులు విచారణ చేపట్టి బాద్యులను శిక్షించాలన్నారు.

## వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త



పట్టణ కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం లో వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న సదా నందను సస్పెండ్ చేయాలని ఎంఆర్‌పీఎస్, ఎల్‌హెచ్ పిఎస్, టీఎన్ ఎస్ఎఫ్, సేవాల్ సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా ఉండకపోవడం, విద్యార్థులకు సరైన పౌష్టికాహారం లోపం రాత్రిపూట వాచ్‌మెన్ లేకపోవటం వల్ల మంగళవారం రాత్రి కొంత మంది దుండగులు అకస్మాత్తుగా రాత్రి ఏడు గంటల సమయంలో దాడి చేసి విద్యార్థులను రక్తస్రావం వచ్చేలా కొట్టడం జరిగిందని ఇట్టి విషయంపై తెలుసుకున్న ప్రజాసంఘాల విద్యార్థి సంఘాల సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులను పరిశీలించగా వార్డెన్‌ను స్థానికంగా ఉండకపోవడం వల్ల ఇలాంటి సమస్యలు వెల్లువ దుతున్నా యన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే తక్షణమే వార్డెన్‌ను స్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ల రాజశేఖర్, భూక్య జగన్, దారావత్ సుభాష్, బానోతు శోభన్, సంతోష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో లారీ దగ్ధం

మరిపెడ, నవంబర్ 16, ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో లారీ దగ్ధం అయిన సంఘటన మున్సిపాలిటీ కేంద్రంలోని జాతీయ రహదారిపై కళాతోరణం వద్ద బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నం నుండి మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి జిప్సం లోడుతో లారీ చేరుకొని వివిధ మందుల షాపులలో సంగం లోడు దింపి మిగతా లోడు మరో షాపులో వేసేందుకు మరిపెడ పట్టణంలో కళాతోరణం వద్ద యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో 11కెవి విద్యుత్ తీగలు లారీకి తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డ్రైవర్ లారీ నిండి కిందకు దిగడంతో ప్రాణనష్టం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను ఆర్పారు. ఈ ఘటనలో సమారు 10 లక్షల రూపాయలు ఆస్తినష్టం వాటిల్లినట్లు తెలిపారు.

## గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులుగా రాంబాబు

చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త



గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల కమిటీ అధ్యక్షులుగా పాప య్య పేట గ్రామానికి చెందిన మజ్జిగ రాంబాబు ఎన్నిక య్యారు. ఈ మేరకు ఆ సంఘం రెండో వార్షిక మహా సభలో సుమారు 30మంది సభ్యు లచే కమిటిని ఏక గ్రీవంగా ఏర్పాటు చేసినట్లు జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ తెలిపారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా జల్లి గ్రామానికి చెందిన జక్క రవి ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా కుండె కుమారస్వామి, దొంగల రాజ్‌కుమార్ వడ్డె రవి, బట్ట మేకల చేరాలు, సహాయ కార్యదర్శులుగా కంకల రాజు, కడారి బీరయ్య, కర్రె రాజ్‌కుమార్, జంగిలి రాజులు ఉన్నారు. అలాగే సభ్యులుగా కుండె రవి, కోరె రాకేష్, బండి మల్లయ్య, పిండి బిక్షపతి, గొట్టె మల్లేష్, మేకల రాజు, బట్టమేకల రవికుమార్, వంగపల్లి చిన్నరాజు, బొల్ల కుమారస్వామి తదితరులు ఉన్నారు.

## శ్రమదోపిడికి గురవుతున్న కస్తూర్భా ఉపాధ్యాయులు

### టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వర్

చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త



నిరంతరం బాలికల వెన్నంటే ఉండి ఉత్తమ విద్యనందిస్తున్న కస్తూర్భాగాంధీ ఉపాధ్యాయులు చాలి చాలని వేతనాలతో శ్రమదోపిడికి గురవుతున్నారని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్భా గాంధీ బాలికల గురుకులంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లేకార్డు, బ్యానర్లు చేబూని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇందులో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటూనే ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూనే తమ వంతు పాత్ర పోశిస్తున్నారన్నారు. అలాంటి వారికి ఉద్యోగ భద్రత లేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అరకొర వేతనాలు, సమస్యలు పేరుకుపోతున్నాయన్నారు. కాంట్రాక్టు విధానమే ఉండదని చెప్పిన ముఖ్యమంత్రి కేసిఆర్ కాంట్రాక్టు ఉద్యోగులను మాత్రం రెగ్యూలర్ చేయడం లేదన్నారు. కస్తూర్భా గాంధీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం దశల వారిగా ఉద్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 26న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు డిసెంబర్ 3న హైదరాబాద్‌లోని స్కూల్ ఎడ్యూకేషన్ కార్యాలయ ముట్టడి ఉన్నందున న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం ఉపాధ్యాయులు తరళిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి పూజారి మనోజ్‌గౌడ్, సీనియర్ నాయకుడు ఆకుల కుమారస్వామి, పెండ్లి మల్లికార్జున్, గురుకులం స్పెషల్ ఆఫీసర్ మెట్టుపెల్లి జ్యోతి, ఉపాధ్యాయినీలు సబిత, షాహీనా, మౌనిక, మంజుల, తేజస్విని, సంధ్య, రాజ్యలక్ష్మి, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## పాఠశాల స్థలం అన్యాక్రాంతం

### - జెసిబిని అడ్డుకుంటున్న యజమాన్యం

మహబూబాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త:

గత కొన్ని సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వాధికారులు జిల్లా



కేంద్రంలోని బాబా గుట్ట ప్రాంతంలోని ప్రభుత్వ స్థలంలో కొంత స్థలాన్ని ఫాతిమా హైస్కూల్ యజమాన్యానికి ఇవ్వడం జరిగిందని యజమానులు స్వయంగా తెలిపారు. అయినా బుదధవారం మున్సిపాలిటీ అధికారులు ఫాతిమా హైస్కూల్, బాబా గుట్ట ప్రాంతం నుండి పట్టణ క్రీడా మైదానం పేరుతో అదే సమీపంలో ఉన్న ఓ ప్రజా ప్రతినిధి మామిడి తోటకు రోడ్డు నిర్మాణం కోసం జెసిబితో చదును చేస్తున్న క్రమంలో ఫాతిమా హైస్కూల్ యజమాన్యం జెసిబిని అడ్డుకుని వెంటనే పాఠశాల యజమాన్యం మున్సిపల్ చైర్మన్‌కు ఫోన్ ద్వారా పూర్తి వివరాలు తెలిపి ఫిర్యాదు

చేశారు. దీంతో తాత్కాలికంగా పనులను నిలిపి వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నిర్మలా జ్యోతి, ఫాదర్ సైమాన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి

పర్వతగిరి, నవంబర్ 16, ప్రభాతవార్త



విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించి రైతులు మేలైన దిగుబడులు సాధించాలని రీజనల్ మేనేజర్ బి.రఘు అన్నారు. బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎనుగల్లు రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ వారు మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యసంగీలో విత్తనాల ఎంపికలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు రకాల గురి ంచి రైతులకు వివరించారు.టీఎస్ సీడ్స్ వారి వరిలో ఎంటియు-1010 కెఎన్ఎం-118 జెపిఎల్-24423 ఆర్ఎన్ఆర్-15048 మొక్కజొన్న డిహెచ్ఎం-117 పెస్సర్లు వేరు శనగ నువ్వులు శనగ మన దగ్గరలోని అగ్రోస్ కేంద్రాలలో లభిస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎఈఓ రాకేష్, సీడ్ ఆఫీసర్ నవ్యక్, రైతు బంధు సమితి కో ఆర్డినేట్ సాంబారు లింగమూర్తి, సభ్యులు నర్సింగం, సతీష్ రావు, బాలరాజు, కోటి, కుమారస్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సీఐ పులి రమేష్‌గౌడ్ అన్నారు. బుదవారం పట్టణంలోని మహేశ్వరం గ్రామంలో ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని, ఆన్‌లైన్ అడ్డాగా జరుగుతున్న మోసాలను నియంత్రించాలంటే ఫోన్‌లో బ్యాంకుకు సంబందించిన వివరాలు ఓటీపీలు అడిగినా, గుర్తు తెలియని యాప్‌లను వినియోగించాలని లింకులు పంపినా వాటికి మనం లొంగవద్దన్నారు. సైబర్ క్రైమ్ వల్ల మోసపోయిన బాదితులు వెంటనే 1930 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడుపాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో....



మండలంలోని మూడు చెక్కలపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలికలకు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని నర్సంపేట గ్రామీణ సీఐ సూర్యప్రసాద్ బుదవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు మొబైల్ ఫోన్‌లలో లోన్ యాప్, క్యూఆర్ కోడ్, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే తప్పుడు ఫోన్ కాల్స్‌ను ఎత్తకుండా జాగ్రత్త పడి వెంటనే ఎవరైనా మొబైల్ ఫోన్ ద్వారా ఇబ్బంది కలిగించినట్లయితే వెంటనే 1930 ఫోన్ నెబర్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది, బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# పరకాల వార్త

# ఇక పరకాల సందరీకరణ !

## నాలుగు ప్రాంతాల్లో జంక్షన్లు

## మరి పాత్ వేలా మాటేమిటి..?



పరకాల-ప్రభాతవార్త

పరకాల పురపాలక సంఘం పరిధిలోని నాలుగు ప్రాంతాలలో సంక్షన్లు ఏర్పాటు చేసి సందరీకరించనున్నారు. పరకాలలోని ప్రధాన కూడళ్ల అయిన అంబేద్కర్ సెంటర్, పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్లతో పాటు మొగుళ్లపల్లి ఎక్స్ వద్ద, సీతారాంపురం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటుకు పాలకవర్గం పూనుకొనుంది. ఈ మేరకు ఆయా ప్రాంతాలలో కొలతలు తీసి మార్కింగ్ చేయడం గమనార్హం. ఆ నాలుగు జంక్షన్ల నిర్మాణం కోసం సమారు రూ. 3.50 కోట్లు మంజూరయ్యాయి. వీటితోపాటు విలీన గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయి. అంతేకాకుండా శ్రీనివాస కాలనీలో అభివృద్ధి పనుల కోసం రూ. 11 కోట్లు కూడా మంజూరైనాయి. దసరా పండగ కంటే ముందుగానే పనులు ప్రారంభించాలని టెండర్లు కూడా ఖరారు చేశారు. అయితే అనూహ్యంగా ఒక జంక్షన్‌కు సంబంధించిన ప్రాంతంలోని గృహ యజమానులు కోర్టుకెక్కడంతో ఆ పనులకు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. వివాదాస్పద సమస్యలు ఉండడం గమనార్హం. రెండు రహదారుల వెంట ఒక వర్గీయులకు సంబందించిన మత సంబంధ నిర్మాణాలు ఉన్నాయి. వాటికి ఎలాంటి ఆటంకం కలిగించకుండా జంక్షన్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. దీంతో ఆ వర్గీయుల నుంచి ఎలాంటి అభ్యంతరాలు ఉండబోవని భావిస్తున్నారు. సున్నితమైన సమస్యను క్లిష్టతరం కాకుండా జంక్షన్ ఏర్పాటుకు పూనుకున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే కోర్టులో వేసిన కేసు అభ్యంతరకరంగా మారిందని అధికార పాలకవర్గీయులు చెబుతున్నారు.

**మరీ పాత్ వే మాటేమిటి..**

పరకాలలో నాలుగు ప్రాంతాలలో జంక్షన్‌లు ఏర్పాటు చేసునట్లయితే రోడ్డుకు ఇరువైపులా పాత్ వే నిర్మించేందుకు వీలుగా ఉంటుంది. అంతేకాకుండా రోడ్డు మీదనే పెడుతున్న తోపుడు బండ్లను సైతం నివారించే అవకాశం ఉంటుంది. దాంతో ముఖ్యంగా ట్రాఫిక్ సమస్య రోడ్లపై వాహానాల పార్కింగ్‌కు ఆస్కారం లేకుండా అవుతుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వారు వేలాది రూపాయల అద్దె చెల్లిస్తున్న షాపుల ముందు దుకాణాలు పెట్టుకొని నయా పైసా ఖర్చు లేకుండా లక్షల్లో వ్యాపారం చేసుకోవడం విడ్డూరం అన్న విషయం గమనార్హం. కాగా సంక్షన్ల నిర్మాణ ంతో పాటు ఫాత్ వే నిర్మించినట్లయితే ట్రాఫిక్ సమస్యను కూడా అరికట్టవచ్చని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# నిజాలను నిర్భయంగా రాసే వాళ్లే నిజమైన జర్నలిస్టులు

## బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను

పరకాల, నవంబర్ 16, ప్రభాతవార్త



నిజాలను నిర్భయంగా రాసే వాళ్లే నిజమైన జర్నలిస్టులని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను అన్నారు. డాక్టర్ మడికొండ శ్రీను పట్టణ పరిధిలోని పనిచేస్తున్న పాత్రికేయ మిత్రులకు బుధవారం ఒక ప్రకటణలో శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 16న జాతీయ పత్రికా దినోత్సవం జరువుకుంటారని పేర్కొన్నారు. భారతదేశంలో ఒక స్వతంత్ర, బాధ్యతాయుతమైన పత్రికా రంగం ఉనికికి గుర్తుగా ఉంటుందని గుర్తు చేశారు. భారతదేశంలో పత్రికా స్వేచ్ఛను పరిరక్షించే లక్ష్యంతో, జర్నలిజంతో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పే లక్ష్యంతో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం నుంచి వారికి లభించే ప్రోత్సాహకాలు పొందేలా తాను వారి పక్షాన ఉంటానని తెలిపారు. ఎప్పుడు, ఏ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడినా తను అండగా తెలిపారు. సీఎం కేసిఆర్, పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జనరంజక పరిపాలన ప్రజల్లోకి మీడియా మిత్రులు బలంగా తీసుకెళ్లాలని శ్రీను ఆకాంక్షించారు.

# సేంద్రియ వ్యయసాయనికి మూలం గోవులు

రాయపర్తి, నవంబర్ 16, ప్రభాతవార్త

సేంద్రియ వ్యవసాయానికి మూలం గోవులని తెలగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. బుధవారం నందీశ్వర గోశాల ఆధ్వర్యంలో మండలంలోని సన్నూరు గ్రామంలో పదిమంది నిరుపేద రైతులకు 20 కోడె దూడలను రాష్ట్ర అధ్యక్షుడు గాడిపెల్లి రాజేశ్వర రావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవుల నుండి వచ్చే పేడ, మూత్రంతో సేంద్రియ పద్ధతిలో పంటలు పండించి రైతులు అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. రసాయసాలు, ఫెస్టిసైడ్స్ వాడడంమ వల్ల భూమి సారవంతం దెబ్బతిని రానున్న భావితరాలకు విషపూరితమైన నేలలను అందించిన వారమవుతామని అన్నారు. రైతులు గోవులలో వచ్చే లంపి స్కిన్ వ్యాధి వలన ఎలాంటి ఆందోళనలు చెందవద్దని, ఒకవేళ లంపిస్కిన్ వైరస్ సోకినట్లయితే తెలంగాణ గోశాల ఫెడరేషన్‌ను సంప్రదించితే వైరస్ నివారణకు ఆయుర్వేదిక్ మందును అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాలమాస సారయ్య, గోశాల ప్రతినిధులు లావుడ్య రవీందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

రాయపర్తి, నవంబర్ 16, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అనిమి రెడ్డి అధ్యక్షుడుగా మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల పనితీరునుపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి ,జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్‌లు మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమనయం చేసుకుంటూ మండల అభివృద్ధికి తోడ్పాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సహకారంతో మండలం అనేక రంగాలలో అభివృద్ధిలో ముందుకు పోతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలుయతయారవుతున్నాయని అన్నారు. తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపిడిఓ జి.కిషన్, ఎంపీఓ తుల రామ్మోహన్, ఏపిఓ కుమార్ గౌడ్, గుమ్మడి వీరభద్రం, సర్పంచులు సూదుల దేవేందర్, గారే నర్సయ్య, చెడుపాక కుమారస్వామి, కందికట్ల స్వామి, భూక్యా బద్రు నాయక్, కుక్కల భాస్కర్, నలమాస సారయకయ, బీకోజీ, సందర్ నాయక్, కిషన్ నాయక్, ఎంపీటీసీలు ఐత రాంచందర్, పాల్గొన్నారు.

# వెంకట్ నారాయణకు సేవా రత్న అవార్డు

పరకాల, నవంబర్ 16, ప్రభాతవార్త

పరకాల పట్టణానికి చెందిన వైద్యుడు గుంటూరు వెంకట్‌నారాయణకు బహుజన రైటర్స్ నేషనల్ కాన్ఫరెన్స్ సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధకృష్ణ, ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటన్‌నారాయణ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా అర్ఎంపీ వైద్యునిగా సేవలు అందించి, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు, కంటి ఆపరేషన్లు వంటి సేవలను గుర్తించి సేవా రత్న అవార్డు అందించారన్నారు. అవార్డుకు సహకరించిన రాదకృష్ణ, తాటి కంటి ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న వెంకట్‌నారాయణను ఆర్ఎంపి నాయకులు అభినందించారు.




# వైయస్ షర్మిల ప్రజా ప్రస్థానం పాదయాత్రను విజయవంతం చేయాలి

పరకాల, నవంబర్ 16, ప్రభాతవార్త



వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధినేత్రి వైఎస్ షర్మిల చేపట్టిన ప్రజాప్రస్థాన పాదయాత్ర విజయవంతం చేయాలని వైఎస్ఆర్‌టిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నాడెం శాంతికుమార్, నియోజకవర్గ ఇంచార్జి అముధాలపల్లి మల్లేశం గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని స్వర్ణ గార్డెన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరకాల పట్టణంలో ఈ నెల 20న పాదయాత్ర ఉంటుందని తెలిపారు. పాదయాత్రగా 20న పట్టణ కేంద్రానికి చేరుకుంటుందని, అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద సభ నిర్వహించినట్లు తెలిపారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి అభిమా నులు వైఎస్ షర్మిల చేపట్టిన ప్రజాప్రస్థాన పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నియోజకవర్గ ఇంచార్జిలు సంఘాల యిర్మీయా, అప్పం కిషన్, సమ్మయ్య, చేవెళ్ల స్వామి, కౌటిల్‌రెడ్డి, సుమిత్, రాములు నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, చల్ల అమరేందర్‌రెడ్డి, ఉరటి శ్రీనివాస్, మండల అధ్యక్షులు, యువజన అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్ డిపో కొనసాగించాలి

## మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

పరకాల, నవంబర్ 16, ప్రభాతవార్త

పరకాల పాత తాలూకాలో ఏర్పాటు చేసిన అర్టీసి బస్సు డిపోను కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే మొటుగూరి భిక్షపతి డిమాండ్ చేశారు. లాభాల బాటలో నడిచిన ఆర్టీసి డిపోలో దినదినం బస్సుల సంఖ్యను తగ్గించి నష్టాల సాకుతో డిపోను ఎత్తి వేయాలని చూస్తున్నారని తెలిపారు. ఈ మేరకు బుధవారం పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులతో కలిసి పరకాల ఆర్టీసీ డిపోను సందర్శించారు. అనంతరం భిక్షపతి మాటాల్డఉతూ 1989లో 105 బస్సులతో ప్రారంభించిన పరకాల బస్ డిపో నేటి పాలకుల అధికారుల నిర్లక్ష్యం వలన 61 బస్సులకు మాత్రమే పరిమితమైందని అన్నారు. సుమారు 400 మందిచే ఆనాడు లాభాల బాటలో నడుస్తూ ప్రయాణికులకు సేవలు అందించిందనీ అన్నారు. పొరుగునున్న హుజురాబాద్ ,భూపాలపల్లి బస్సు డిపోలు వారి ప్రాంతం న్డుఇ అధిక లాభాలు వచ్చే రూట్లలో బస్సులు నడుపుతుంటే పరకాల డిపో మాత్ర ం పల్లె వెలుగుల పేరుతో మాత్రమే ఎక్కువ సర్వీసులు నడిపిస్తుందన్నారు. భూపాలపల్లి డిపో బస్సులను లాభాల రూట్లో నడిపిస్తే ఆ జిల్లాలో ఆధాయం లేదు అని చూపిస్తూ సబ్ డిపోగా చేసి రాను రాను డిపో ఎత్తివేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అధికారి చేపట్టి ఎనిమిది సంవత్సరాలు కావస్తున్నా ఏ ఒక్క రోజు కూడా పరకాల డిపో అభివృద్ధి రూట్ల గూర్చి ఆదాయం గురించి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా పాత తాటుకాలో చారా రోజుల క్రితం ఏర్పాటైన బస్సు డిపో స్థాయి తగ్గకుండా శ్రద్ద వహించాలని కోరారు. లేని పక్షంలో పరకాల ప్రాంత ప్రజలతో ఏకమై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవుని మేఘనాద్, హన్మకొండ జిల్లా ప్రసాద్ కార్యదర్శి ఆర్‌పి.జయంత్‌లాల్, మాదారం చెరువు చైర్మన్ పిట్ట వీరస్వామి, వినిశెట్టి రాజేష్, బలబద్రం రాజు పాల్గొన్నారు.



# సహకార విశేష స్ఫూర్తితో సంఘాల ఏర్పాటు: చీఫ్‌విప్

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

సహకార స్ఫూర్తితో విశేష కృషితో నేడు పలు అసోసియేషన్లను సహకార సంఘంలో నమోదు చేయించడం జరిగిందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. 69వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకొని కల్పలత సూపర్‌బజార్ ఆధ్వర్యంలో సూపర్‌బజార్ ఆవరణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చీఫ్ విప్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఒక్కరి కోసం అందరం అందరి కోసం ఒక్కరు అనే గొప్ప సహకార స్ఫూర్తితో వ్యవస్థలను మరింత భలోపేతం చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ సందర్భంగా సహకార సంస్థ గొప్పతనాన్ని తెలిపేందుకు సంబంధించిన ఒక సంఘటన వివరించారు. ఎంజిఎం హాస్పిటల్లో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బంది ఔట్ సోర్సింగ్ సంస్థ కింద నడిచేదని కాని ఆ సంస్థ కార్మికులకు జీతాలు సరైన పద్ధతిలో చెల్లించడం లేదని నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే అప్పుడు నాకు తట్టిన ఒక మహోన్నత ఆలోచననే వారు సొసైటిగా నమోదు చేసుకోవడం తద్వారా నేడు వారే సొంతంగా ఔట్ సోర్సింగ్ సంస్థను నిర్వహించుకునే స్థాయికి తీసుకెళ్లిందన్నారు. వారి సహకార సంస్థగా ఏర్పడిన అనంతరం వారి జీతం కంటే అదనంగా మూడు వేల రూపాయలను పొందుతున్నారన్నారు. ఇదంతా వారు సొసైటిగా నమోదు చేసుకోవడం



వల్లనే సాధ్యమైందని చీఫ్‌విప్ వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌బజార్ చైర్మన్ వర్ధమాన్, జనార్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ జగన్మోహనరావు, వైస్ చైర్మన్ ఎండి.షఫీ, డైరెక్టర్లు దానం ప్రతాప రుద్ర, ఆటో యూనియన్ అధ్యక్షులు నరసింహ, త్రిచక్ర ఆటో యూనియన్ సంఘం బాధ్యులు, ఎంజిఎం సొసైటి బాధ్యులు తదితరులు పాల్గొన్నారు

## హుస్నాబాద్ ఎమ్మెల్యేను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

ఇటీవలే మోకాలు కీలు మార్పిడి ఆపరేషన్ చేయించుకున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌బాబును మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం పరామర్శించారు. మంత్రి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంగా ఉండాలని, త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు. మంత్రితో పాటు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర దివ్యాంగుల అభివృద్ధి



సంస్థ చైర్మన్ కే. వాసుదేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేయూ పరీక్షల విభాగంలో అక్రమ నియామకాలు

### -జే.అన్వేషినివ ఎంటనే ఉద్యోగం నుండి తొలగించి క్రిమినెల్ కేసులు నమోదు చేయాలి

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

కేయూ పరిపాలన అధికారుల అండదండలతో గతంలో పీజీ కాలేజ్‌లో విద్యార్థుల నుండి డబ్బులు కాజేసిన అన్వేషిని మళ్ళి కేయూ పరీక్షల విభాగంలో సర్టిఫికెట్ సెక్షన్‌లో మళ్లి పెట్టి అక్రమాలను పాల్పడిన వ్యక్తి పైన విచారణ చేపట్టకుండా పరీక్షల విభాగంలో అక్రమ నియామకాలు చేస్తూ ప్రతిభ గల విద్యార్థులకు నమ్మకం లేకుండా చేస్తున్న అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని లేదంటూ పెద్ద మొత్తంలో ఆందోళనలు చేపడుతామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేయూ జాక్ చైర్మన్ తిరుపతియాదవ్, టీజీవిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్‌కుమార్, బిఎస్‌ఎఫ్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కాడపక రాజేందర్ జాక్‌నేతలు కొండపాక రాకేష్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## యూనివర్శిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ధర్నా

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు16 ప్రభాతవార్త :*

దేశవ్యాప్తంగా యూనివర్శిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని, రిటైర్మెంట్ వయసు 65సంవత్సరాల వరకు పెంచాలని, దేశ జీడిపిలో ఆరుశాతం నిధులు విద్యకు కేటాయించాలని, నూతన విద్యావిధానం-2020ని పార్లమెంట్‌లో, అసెంబ్లీలలో సమగ్రంగా చర్చించాలనే డిమాండ్‌తోపాటు పలుసమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ యూనివర్శిటీ, కాలేజ్ టీచర్స్ ఆర్గనైజేషన్ పిలుపులోభాగంగా పరిపాలన భవనం ముందు గంటసేపు ధర్నా చేశారు. ఈ ధర్నానుద్దేవించి ఏఐఎఫ్‌యుసీటీఓ నాయకులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ మూడురోజుల పాటు దేశవ్యాప్తంగా యూనివర్శిటీలలో జరుగుతున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డిమాండ్‌చేశారు. ధర్నాలో డాక్టర్ ఆశీర్వాదం, డాక్టర్ గడ్డం కృష్ణ




మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌డి.ప్రసాద్, నాగయ్య, నరసింహులు, శ్రీనివాస్, చీకటి శ్రీనివాస్, మధుకర్‌రావు, వీణ, అనిల్‌కుమార్, సంగీత్‌కుమార్, భాగ్య, శ్రీలత, శ్రీదేవి, వందన, వెంకటేశ్వర్లు, శశిధర్, సుజాత, ప్రియాంక, కవిత, రాధిక, ఉష, చందులాల్, చంద్రశేఖర్, మంజుల, సునీత, కల్పన, శ్రీలక్ష్మి, వినూత్న పాల్గొన్నారు.

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

*నల్లబెల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త*

చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ స్కూల్ కాంప్లెక్స్ అధికారి రామస్వామి ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో ప్రత్యేక సమావేశం బుదవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రతి పాఠశాల నుండి యాభై శాతం ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిరియెడ్ ప్లాన్ తయారి, పాఠశాలకు హాజరు కాని పిల్లల పట్ల పాఠశాలకు రప్పించే ప్రయత్నంతో పాటు చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి తరగతులు నిర్వహించాలని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బోధనాంశాలు, చర్చించడం జరిగిందన్నారు.






## కేయూలో అంతర్‌జిల్లా రెజ్లింగ్ ఎంపికలు

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు16 ప్రభాతవార్త :*

2022-23 సంవత్సరానికి కేయూ పరిధిలోని డిగ్రీ, పీజీ అంతర్‌కళాశాలల రెజ్లింగ్(పురుషుల మహిళల) ఎంపికలు ఈనెల 18న ఉదయం 7గంటలకు గతంలో ప్రకటించిన విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంకు బదులుగా జవహర్‌లాల్ నెహ్రూస్టేడియంకు మార్చినట్లు, విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాల ప్రిన్సిపాల్‌లు, ఫిజికల్ డైరెక్టర్లు క్రీడాకారుల దృష్టికి తీసుకరావాలని విశ్వవిద్యాలయ క్రీడాకార్యదర్శిని డాక్టర్ టి.సవితా జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రంగోలీ

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు16 ప్రభాతవార్త :*



మూడవ రోజు లైబ్రరీ వారోత్సవాల్లో భాగంగా విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయంలో రంగోలి కార్యక్రమం బుధవారం జరిగింది. 50మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా విజేతలకు బహుమతులు 19వ తేదీన జరుగు ముగింపు కార్యక్రమంలో అందచేస్తామని డాక్టర్ రాధికరాణి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సుజాత, తేజవాజ్ జావేర్ పాల్గొన్నారు.

## చిన్నారులకు ఉచిత గుండెవైద్య శిబిరం

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



రాష్ట్రీయల బాల స్వస్త్ య కార్యక్రమంలో భాగంగా ఎంజిఎం ఆసుపత్రిలో గల డిస్టిక ఎర్లీ ఇంటర్వేన్షన్ సెంటర్లో(డీఇఐసీ) కిమ్స్ ఆసుపత్రి సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో బుదవారం పిల్లలకు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు ప్రారంభించగా 18 ఏళ్ల లోపు పిల్లలకి గుండె వైద్య నిపుణులు డాక్టర్ సుధీప్‌వర్మ, వైద్య పరీక్షలు, 2 డీ ఎకో నిర్వహించారు. ఇందులో 145 మందిని పరీక్షించి 44 మందికి గుండె సంబంధిత శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. వీరిని శస్త్ర చికిత్స కిమ్స్ హాస్పిటల్‌కు తరళిస్తున్నట్లు ఆర్బీఎస్కే జిల్లా సమన్వయకర్త డాక్టర్ గీతాలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహన్ వెంకట్, డాక్టర్ రోషన్, డా. శ్రీలక్ష్మి, డా.రవీందర్, డీఇఐసీ మేనేజర్ అనిల్‌కుమార్, ఆర్‌బిఎస్‌కే వైద్యాధికారులు, డీఇఐసి సిబ్బంది, కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది ప్రశాంత్, కమల్ పాల్గొన్నారు.




## దివ్యాంగుడికి ప్రయాస భారతీయుడు చేయూత

*దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త*



మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొమ్మగాని పూర్ణచందర్ గౌడ్ తాటిచెట్టుపై నుండి పడి వెన్నుపూస దెబ్బతిని మంచానికి పరిమితమై బాద పడుతున్న తరుణంలో ప్రవాస భారతీయ స్వచ్ఛంద సేవా సంస్థ హోప్ ఫర్ స్పందన ఉపాధ్యక్షుడు లక్ష్మీనర్సింహా, కోటా సంస్థ సభ్యులు డాక్టర్ సలేంద్ర సహకారంతో బుదవారం ఒక లక్ష 20వేల రూపాయల వ్యయంతో ఇదే గ్రామంలో పూర్ణచందర్‌గౌడ్‌కు కిరాణం షాపును పెట్టించారు. ఈ షాపును సంస్థ ఉపాధ్యక్షుడు లక్ష్మీనరి ్సంహాకోట అందించారు. నిరుపేద వికలాంగుడిని చేరదీసి మనోధైర్యం కల్పించారు. వీరి పిల్లలకు చదువుకు ప్రతి సంవత్సరం పదివేల రూపాయల సహాయం అందజేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో సంస్థ సమన్వయ కర్త బిడిఎల్ విన్నర్ సంస్థ అధ్యక్షుడు రఘు, తెలంగాణ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి కన్వీనర్ కంచుగట్ల సుభాష్, హృదయాలయ సంస్థ అధ్యక్షులు డాక్టర్ గణేష్‌బాబు, శంకర్, రాజు, మహేష్, ఉదయ్, సతీష్, లింగయ్య, ఉపసర్పంచ్, రాజాబాబులు ఉన్నారు.

## చెన్నారావుపేట గ్రామపంచాయతీని సందర్శించిన ఇన్‌చార్జి ఎంపిడివో

*చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త*



ఇన్‌చార్జి ఎంపిడివో కూచన ప్రకాష్ బుధవారం చెన్నారావుపేట గ్రామ పంచాయతిని సందర్శించారు. గ్రామపంచాయతిలోని రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే గ్రామంలో చేపట్టిన వివిధ రకాల అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాల పురోగతిపై గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్యతో చర్చించారు. ఈ సందర ్భంగా ఎంపిడివో మాట్లాడుతూ రోజు వారి పారిశుద్ధ్య నివారణ, మంచినీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామంలో ఎలాంటి సమ స్యలు ఏర్పడినా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామ పంచాయతి రికార్డులు రిజిస్టర్లు క్రమం తప్ప కుండా ఎప్పటికప్పుడు ప్రగతి నివేదికను నమోదు చేసుకొని అందుబాటులో ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి రాజేందర్‌కు సూచించారు.

## జిల్లా స్థాయి పోటీలకు సిద్దార్థ విద్యార్థులు

*చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త*

చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన జాటోతు అంజలి, ఎన్.రామ్‌చరణ్, ఎస్.గణేష్, కే.అఖిల్, మూడు జగదీష్‌లు ఇటీవలే మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికయ్యారన్నారు. వీరంతా ఈ నెల 22న జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థులను స్థానిక పాఠశాలలో బుధవారం అభినందించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జక్కులు జగదీశ్వర్, మేడి రమేష్‌గౌడ్,అలుగోజు వీరాచారి, వెంకటేశ్వర్లు, పొన్నం రమేష్ పాల్గొన్నారు.

# తేజా మిర్చి పండించే రైతులకు సువర్ణ అవకాశం

**చెన్నారావుపేట, నవంబర్ 16, ప్రభాతవార్త**



చెన్నారావుపేట, నెక్కొండ మండలాల్లో తేజా రకం మిరప తోటలు పండించే రైతుల కోసం అరుదైన అవకాశం అందుబాటులోకి వస్తున్నట్లు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సరిత అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో అక్షయ రైతు ఉత్పత్తి దారుల సమావేశం చిర్ర సృజన అద్యక్షతన బుదవారం ఏర్పాటు చేశారు. ఉప్పత్తి దారుల కార్యక్రమాలకు సంబందించిన పలు అంశాలపై సమీక్షా కొనసాగించారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ మాట్లాడుతూ రెండు మండలాల్లో క్లస్టర్ స్థాయిలో మిరప కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చొరవతో కొనుగోలుకు సంబందించిన అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. దీని వలన ఈ ప్రాంత రైతులకు మార్కెట్‌లో లభించే ధరతో పాటు అధనంగా అయ్యే ఖర్చులన్ని తగ్గుతాయన్నారు. అంతేగాక ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లోకి జమ అవుతాయన్నారు. కేవలం తేజా రకం మిరప రైతులకు మాత్రమే ఈ అవకాశం అందుబాటులోకి వచ్చిందన్నారు. కాగా గ్రామాల్లో ఉన్నటువంటి రైతు ఉత్పత్తి దారుల సంఘాలు క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకొని లాభాల వైపు ప్రయణించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల ఏపిఎంలు ఈశ్వర్, శ్రీనివాస్, సీసీలు రవి, యాకాంబ్రం, వెంకటేశ్వర్లు, మాణిక్యం, కట్టయ్య, మంజుల, బోర్డు డైరెక్టర్లు, తిరుమల, అనిత, సునిత, చిన్ని, తదితరులు ఉన్నారు.

# కెజిబివి ఉపాధ్యాయినిల సమస్యలను పరిష్కరించాలి

*నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త*




తెలంగాణలో కె.జి.బి.వి ఉపాధ్యాయుల శ్రమ దోపిడి యదేచ్ఛగా కొనసాగిస్తున్నారని ఉపాధ్యాయినీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ అన్నారు.బుధవారం నర ్సంపేట మండలం మహేశ్వరంలోని అర్భన్ రెసిడెన్షియల్ పాఠశాల ముందు మధ్యాన భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ వచ్చాక కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ అనే పదాలే ఉండవని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ అనేది పూర్తి వెట్టి చాకిరి అని నాటి తెలంగాణ ఉద్యమ నేత అయినటువంటి నేటి తెలంగాణ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ మాట్లాడి,దానికి భిన్నంగా వ్యవమరిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో మన హక్కులు మనం సాధి ంచుకోవాలంటే కేవల ం పోరాటాల ద్వారా మాత్రమే సాధించబడుతాయి కానీ బిచ్చమేత్తుకోవడం ద్వారా సాధించబడవని, మన హక్కుల సాధన కోసం పోరాటమే ఏకైక మార్గమని అన్నారు.టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మూడు ధశల నిరసన కార్యక్రమాలలో మరియు పోరాటంలో అందరూ కెజిబివి ఉపాధ్యాయులు తమవంతుగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ నెల 26 తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ,డిసెంబర్ 3న స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కార్యాలయం హైదరాబాద్ ముందు జరిగే నిరసన ప్రదర్శనలో అందరూ పాలుపంచుకోవాలని కోరారు.కెజిబివి ఉపాధ్యాయినిలను,సిబ ్బందిని రెగ్యూలర్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని,పనికి సమాన వేతనం చెల్లించాలని ఉపాధ్యాయినిలకు 27 రోజులు సాధారణ సెలవులు మంజూరు చేయలని, ఉపాధ్యా యినిలకు రాత్రి విధుల నుండి తొలగించి వారి స్థానంలో మాట్రినులను నియమించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని రిపేర్లకు ప్రత్యేక నిధులు కేటాయించాలని బదిలీలు నిర్వహించాలని తదితర డిమాండ్స్‌ను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి.పి.టి. ఎఫ్ జిల్లా కార్యదర్శి పూజారి మనోజ్ గౌడ్, సీనియర్ నాయకులు ఆకుల కుమార స్వామి, నెక్కొండ మండల పిండి మల్లికార్జున్, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఇషాక్ అలీ, రమేష్, రాంబాబు, కుమారస్వామి, రాజ్‌కుమార్, రోజా, రత్న, లత తదితర ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## సిఐటియు భవన నిర్మాణ కార్మికుల కమిటి ఎన్నిక

*నల్లబెల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త*




నల్లబెల్లి మండల సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం ఎన్నిక బుదవారం ఏకగ్రీవంగా ఏర్పాటు చేసినట్లు సిఐటియు జిల్లా నాయకులు కొమురయ్య శ్రీధర్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని బుదవారం ఏర్పాటు చేసిన ఎన్నిక సమావేశంలో వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని వారు పేర్కొన్నారు. దేశంలో ప్రజలందరిని కూడు, గూడు, నీడనిచ్చే దానిలో ప్రధాన భాగస్వాములు భవన కార్మికులు, హమాలీలని వారు గుర్తు చేశారు. వీరికి ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు అందించి ప్రమాధ భీమాతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నారు. సిఐటియు మండల కార్యదర్శిగా బయ్య కుమార్, సహాయ కార్యదర్శిగా కడియాల మనోహర్, సభ్యులగా శరత్, భవన నిర్మాణ కమిటీ మండల అధ్యక్షులుగా ఖ్యాతం మొగిళి ఉపాధ్యక్షులుగా నాగేశ్వర్‌రావు, బొద్దుల నర్సయ్య, కార్యదర్శులుగా కుమార్, ప్రభాకర్, సభ్యులుగా మధు, ఎల్లస్వామి, ప్రభాకర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, భవన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

*దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త*



విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని మండల విద్యాశాఖాధికారి చదువుల సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలను బుదవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందుండి మొదటి స్థానంలో రావాలన్నారు. విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్, జనార్ధన్, సుశీల, సిఆర్‌పిలు గీత, కృష్ణ, రవి, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## బాదితున్ని పరామర్శించిన దొంతి

*నెక్కొండ, నవంబర్ 16, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన రేగుల ఐలయ్యకు చేతికి గాయపడగా అతనిని మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. అనంతరం మండలం లోని రెడ్లవాడ గ్రామానికి చెందిన మాజీ పట్వారి కర్మిండ్ల చొక్కారావు దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామరి ్శంచారు. ఆయన వెంట టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కిసాన్ సెల్ అద్యక్షులు గై లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షర్మిల పాదయాత్రలో ములుగు జిల్లా నాయకులు

*ములుగు, నవంబర్ 16, ప్రభాతవార్త :*

వైఎస్ఆర్‌టిపి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేపట్టిన మహా ప్రజా ప్రస్తానం పాదయాత్ర 3200 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ జిల్లాలో చేపట్టిన పాదయాత్రలో ములుగు జిల్లా నాయకులు పాల్గొన్నారు. ములుగు జిల్లా అధ్యక్షులు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మెట్టు సురేష్ పాల్గొని మాట్లాడుతూ వైఎస్సార్ సంక్షేమ పాలన రావాలంటే వైఎస్ షర్మిలతోనే సాధ్యమవుతుందని అన్నారు. పాదయాత్రలో షర్మిలమ్మ ఏ ఊరు వెళ్లిన, ఏ నియోజకవర్గానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి మహిళా సిఎంను చేయడం పార్టీ మా లక్ష్యమని వారన్నారు. ఈ పాదయాత్రలో జిల్లా ప్రచార కార్యదర్శి ఎండీ ఖైదర్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఒదుల లక్ష్మీ, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు దుగ్యాల ప్రవీణ్ రావు, జిల్లా యూత్ అధ్యక్షులు అన్న తిరుపతి, ములుగు మండల అధ్యక్షులు కొండబోయిన దిలీప్, యూత్ మండల అధ్యక్షులు చేను నరేష్, అబ్బాక ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.



# కేసిఆర్ పాలన అంతం తీన్మార్ మల్లన్న పంతం

**ఈనెల 26న భద్రాచలం నుండి పాదయాత్ర**

**పాదయాత్రలో ప్రజలు భాగస్వాములు కావాలి**

**తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్**

*ములుగు, నవంబర్ 16, ప్రభాతవార్త :*

కేసిఆర్ పాలన అంతం తీన్మార్ మల్లన్న 7200 పంతం అని తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం, విద్య, సత్వర న్యాయం, అవినీతి లేని రాజకీయ వ్యవస్థ నిర్మాణమే 7200 టీం లక్ష్యమని తెలిపారు. అమరుల ఆశయ సాధన దిశగా మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఈ నెల 26 న భద్రాచలం నుండి తీన్మార్ మల్లన్న పాదయాత్ర ప్రారంభమవుతుందని, ఈ పాదయాత్రలో ప్రతి ఒక్కరు బాగ స్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. సమాజంలో నెలకొన్న అవినీతి అక్రమాలను రూపుమాపేందుకు తీన్మార్ మల్లన్న దీక్షలో విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, మేధావులు, కవులు, కళా కారులు, కార్మికులు, కర్ష కులు, జర్నలి స్టులు, ప్రజలు అధిక సం ఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని ఆయన కోరారు.



టిఆర్ఎస్ ప్రభు త్వం పేద ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ అరాచకాలను అక్రమాలను, దోపిడీలను, భూకబ్జాలను, ఇసుక దందాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజలను జాగృతం చేసే చైతన్యం లో ఉన్నారని కిషన్ అన్నారు.

# ఆదివాసీలు ఏకమైతేనే ప్రగతికి బాటలు ...!!

**-హక్కులను సాధించుటకు ఐక్యంగా ఉద్యమించాలి**

**-జిల్లా కలెక్టర్‌లు, ఐటిడిఏ పీవోలు మా హక్కులను అమలు చేయాలి**

**-ఆదివాసీ ప్రజాప్రతినిధులు అభివృద్ధికి చేదోడు వాదోడుగా నిలవాలి**

**-విద్య, వైద్యం జీవోల అమలులో ఐటిడిఏ ముందు ఉండాలి**

**-అధికారులను ప్రశ్నించినప్పుడే సమస్యలు పరిష్కారానికి దోహదం**

**-జాతీయ కో.ఆర్డినేటర్ గడ్డం ప్రేమ్‌కుమార్**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ఆదివాసీలు అందరూ ఏకమైతేనే ప్రగతికి బాటలు పడతాయని లేకపోతే అభివృద్ధిలో వెనుక పడి పోతారని తుడుందెబ్బ జాతీయ కో.ఆర్డినేటర్ గడ్డం ప్రేమ్‌కుమార్ అన్నారు. తాడ్వాయి మండలం మేడారంలో తుడుందెబ్బ నిర్వహించినటువంటి రెండు రోజుల మహాసభలు ముగింపు సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఒపేందర్, జిల్లా అధ్యక్షులు చింత కృష్ణ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ .. ఆదివాసీలకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులను సాధించుటకు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. అదేవిదంగా ఆదివాసీల అభివృద్ధి కోసం నియమించబడిన జిల్లా కలెక్టర్‌లు, ఐటిడిఏ పీవోలు మా హక్కులను అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా ఆదివాసీ ప్రజాప్రతినిధులు అభివృద్ధికి చేదోడు వాదోడుగా నిలిచినప్పుడే అడవుల్లో నివసించే ఆదివాసీలకు అభివృద్ధి ఫలాలు అందుతాయని అన్నారు. లేని యెడల గ్రామాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా ఉంటున్నాయని అన్నారు. గడిచిన 10 సంవత్సరాలలో మారుమూల గ్రామాలలో విద్య, వైద్యం, రోడ్డు నిర్మాణం అభివృద్ధి పనులు చేపట్టకపోవడం, ఆదివాసీ ప్రజలు వెనుకబడిపోయారని వైద్యసదుపాయం లేక కూడా రకరకాల వ్యాధులు సోకి అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. మారుమూల గ్రామాలకు రోడ్ల నిర్మాణం లేకపోవడంతో పూర్వకాలం వలనే అవస్థలు తప్పడం లేదని అన్నారు. ఆదివాసీలకు రాజ్యాంగంలో కల్పించిన జీవోలను ఐటిడిఏ అధికారులు ముందుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను ఆదివాసీ ప్రజలు అధికారులను నిలదీసినప్పుడే సమస్యలు పరిష్కారానికి దోహదమవుతాయని అన్నారు. ఇప్పటికైనా మించి పోయినది ఏమీ లేదని మహాసభల సందర్భంగా సభకు హాజరైన వక్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ సంఘాల వారు అవగాహనతో ముందుకు కదలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు పొదెం కృష్ణప్రసాద్, తుడుందెబ్బ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దబ్బాక శ్రావణ్‌కుమార్, రాష్ట్ర నాయకులు పొదెం రత్నం, వివిధ జిల్లాల నుండి వచ్చిన నాయకులు, జిల్లా కమిటీలు, మండల కమిటీలు, ఆదివాసీ ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు తదితరులు హాజరయ్యారు.



# రోడ్ల పనుల్లో నిధులు స్వాహాయేనా ...?

**-మేడారంలో రోడ్లకు మోక్షం లేనట్లేనా ...?**

**-గుంతలు తీసి రాళ్ళు రోలింగ్ చేసిన వైనం**

**-పట్టింపులేనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు**

**-రోడ్ల మరమ్మత్తు పనులను గాలికి వదిలేసిన వైనం**

**-ఇసుక లారీలతో గుంతలు పడి పాడైన జాతర రోడ్లు**

*తాడ్వాయి, ప్రభాతవార్త*

ప్రపంచంలో పేరుగాంచిన మేడారం మహాజాతరకు ప్రతి రోజు వేలాదిమంది తరలి వస్తున్నారు. అభివృద్ధి చేయాల్సిన అదికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మేడారం రోడ్ల మీద నుండి ఇసుక లారీలు వెళ్ళడంతో రోడ్లన్ని పాడైపోయి గుంతలు పడ్డాయి. వారం రోజుల క్రితం సంబంధిత శాఖ అధికారులు గుంతల్లోని రాడ్లను తీసి మళ్ళీ రోలర్‌తో రోలింగ్ చేసి వదిలివేశారని భక్తులు ఆరోపిస్తున్నారు. తూ .. తూ .. మంత్రంగా చేసిన పనులతో నిధులు స్వాహా చేసినట్లేనా ..? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. శివరాంసాగర్ చెరువు నుండి ఇంగ్లీష్‌మీడియం వరకు, జంపన్నవాగు నుండి కొత్తూరు వరకు, నార్లాపురం క్రాస్ నుండి గ్రామం చివరిలోకి, ప్రాజెక్టు నగర్ గ్రామం నుండి కిలోమీటర్ దూరం వరకు, వెంగళాపురం గ్రామంలో పర్‌లాంగ్ దూరం వరకు ఇసుక లారీలతో రోడ్డంతా పాడైపోయిందని అధికారులు రెండు రోజుల క్రితం వచ్చి గుంతలను సమానం చేసి వెళ్ళారని, పనులు మాత్రం పూర్తి చేయలేదని అన్నారు. మరమ్మత్తు పనులతో లక్షలాది రూపాయలు వృధా చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఫిబ్రవరిలో జరిగే మినీ జాతరకు రోడ్లు మరమ్మత్తు పనులతో సరి పెడుతున్నారని, పూర్తి పనులు మాత్రం చేయట్లేదని అంటున్నారు. గత మహాజాతర సందర్భంగా ఇవేం పనులను, బీటీ నిర్మాణం పనులు చేసి లక్షలాది రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. పనులు పూర్తి అయ్యి ఏడాది గడువక ముందే రోడ్లన్ని పాడైపోవడంతో పనులు ఏ విధంగా చేస్తున్నారో తెలుస్తుందని అంటున్నారు.








# వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టం వర్తింపజేయాలి

**కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వాసు**

*ఏటూరు నాగారం, నవంబర్ 16 ,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని వర్తింపజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జ్ఞానం వాసు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు బుధవారం జరిగిన వ్యవసాయ కూలీలు సమావేశంలో ఆయన సీఐటియు జిల్లా అధ్యక్షులు దావూద్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ పెరుగతున్న ధరలకు అనుగుణంగా కార్మిక చట్టాలను ప్రభుత్వాలు సవరణ చేపడితే , కూలీలు పడుతున్న శ్రమకు ఫలితం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూలీల సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని స్థానిక తహసీల్దార్ సంజీవ అన్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకురాలు గట్టు సరస్వతి, కర్నె సమ్మక్క, పాగ కవిత, సోలం కమల, మంకిడి ధనలక్ష్మీ, జనగం సమ్మక్క, దుర్గమ్మ, చిన్నక్క, సమ్మక్క, జ్యోతి, లక్ష్మీ, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మిత్ర బృంధం

*ఏటూరు నాగారం, నవంబర్ 16 ,ప్రభాతవార్త:*

ఏటూర్‌నాగారం మండల కేంద్రానికి చెందిన మామిడి స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. 2003 -2004 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల మిత్ర బృంధం ఆ కుటుంబానికి రూ. 36 వేలు ఆర్థిక సహాయంతో పాటు క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వామితో పాటు విద్యనభ్యసించిన మిత్రులు పాల్గొన్నారు.



# 98 శాతం పూర్తయిన పోడు భూముల సర్వే

**22వ తేదీ వరకు గ్రామసభలు పూర్తి**

**ఇంచర్ల వద్ద ట్రైబల్ విలేజి నిర్మాణం**

**త్వరలో జాతీయ రహదారి పనులు**

**ఆర్టీసీ బస్ డిపోకు స్థలం కేటాయింపు**

**ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**



**ములుగు, నవంబర్ 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే అత్యధికంగా ములుగు జిల్లాలో పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని రైతుల నుండి దరఖాస్తులు రావడంతో గత నెల రోజులుగా గ్రామాలలో చేపట్టిన పోడు భూముల సర్వే 98 శాతం పూర్తయిందని ఆయన జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆయన పాత్రికేయుల సమావేశంలో వివరించారు. 1952 నుండి ఉన్న పోడు భూముల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందించన్నారు. 2005 వరకు సాగులో ఉన్న ప్రతి రైతుకు పోడు భూములకు పట్టాలందించేందుకు రైతులు సమర్పించిన ఆధారాలను సరిచూడటంతో పాటు గూగుల్ మ్యాప్ ద్వారా తగిన నిర్ధారణ చేసుకొని పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు. సర్వే నిర్వహణలో రైతులు సందేహాలను వ్యక్తం చేసినట్లయితే మరోసారి సర్వే చేయడానికి వెనుకాడేది లేదని అన్నారు. సర్వేలో చిన్న చిన్న పొరపాట్లు జరిగినా కూడా సరిదిద్దే ప్రయత్నాలు చేస్తామని తెలిపారు. 2005 లో సాగు భూమి ఎంత ఉందో ప్రభుత వ్ం వద్ద రికార్డులు ఉన్నాయని, గతంలో భూములకిచ్చిన పట్టాలు పోను మిగిలిన రైతులకు పట్టాలు మంజూరు చేస్తామని అన్నారు. పోడు భూముల విషయంలో ఏ ఒక్క రైతు కూడా నష్టపోకూడదని రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యమని, సిఎం కేసిఆర్ కలెక్టర్ల సమావేశంలో ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారని ఆయన గుర్తుచేశారు. సిఎం కేసిఆర్ ఆదేశాలతో ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా ఉండేందుకు సర్వేను పారదర్శకంగా నిర్వహించినట్లు కలెక్టర్ వివరించారు. బండారుపల్లి, జాకారం శివారుల్లో 1950 లో ఫారెస్టు సెటిల్‌మెంట్ ఆఫీసర్ సుమారు 538 ఎకరాల అటవీశాఖకు చెందిన భూమిని డీనోటిఫై చేసి రెవెన్యూ శాఖకు అప్పగించారని తెలిపారు. ప్రస్తుతం ఈ భూముల్లో కలెక్టరేట్ నిర్మాణంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం, ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం కేటాయిస్తుండటంతో ఫారెస్టు అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు తెలిపారు. గతంలో వారు రెవెన్యూ శాఖకు అప్పగించిన భూములను నిర్ధారణ చేసేందుకు సర్వే నెంబర్ 573 / 1, 573 / 2 లలో రెండు శాఖల దా వ్రా ఉమ్మడిగా సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. మరో రెండు మూడు రోజుల్లో సర్వే పూర్తయితుందని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయం నిరా ్మణానికి కేటాయించిన స్థలంలో ఎటువంటి ఇబ్బందులు లేవని, అదే స్థలంలో కలెక్టరేట్ నిర్మాణ పనులను త్వరలో రాష్ట్ర మంత్రులు ఉన్నతాధికారులతో ప్రారంభిస్తామని ఆయన అన్నారు. టెండరు ప్రక్రియ కూడా పూర్తయిందని, వేగవంతంగా పనులను పూర్తిచేసి కలెక్టరేట్‌ను అందుబాటులోకి తెస్తామని తెలిపారు. జాకారం గ్రామంలో జాతీయ రహదారికి ఇరువైపుల సుమారు 1154 ఎకరాల భూమికి హద్దులు ఏర్పాటుతో పాటు కందకాల తవ్వకం పూర్తయిందని కలెక్టర్ పేర్కొన్నారు. గిరిజన యూనివర్సిటీకీ కేటాయించిన భూమిలో సైతం కందకాల నిర్మాణాన్ని పూర్తిచేసి హదులు నిర్ణయించామని అన్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశంలో గిరిజన యునివర్సిటీ పై స్పష్టత వస్తుందని ఆ తరువాత వచ్చే ఆదేశాల ప్రకారం జాకారం వద్ద ఉన్న వైటిసీలో తరగతుల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లా పరిధిలోని గట్టమ్మ దేవాలయంలోని మహ్మద్‌గౌస్ పల్లె వరకు నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని కలెక్టర్ వివరించారు. సంబంధిత కాంట్రాక్టర్ చే ఇప్పటికే ప్యాచ్ వర్క్‌లను సైతం పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ఏటూరునాగారం, బ్రహ్మణపల్లి, జగన్నాథపురం, ఎదిర ప్రాంతాలలో జాతీయ రహదారి దెబ్బ తిన్నదని దాని మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. వానాకాలం సీజన్‌లో అత్యధికంగా 220 మి.మి వర్ష పాతం నమోదు కావడంతో రోడ్లు దెబ్బతిన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పస్రా, తాడ్వాయి మధ్యలో 130 మీటర్ల జాతీయ రహదారి పూర్తిగా దెబ్బ తిన్నదని, జలగలంచ బ్రిడ్జి కొండపర్తి వద్ద శాశ్వత ప్రాతిపాదికన సిసి తో నిరా ్మణ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. పస్రా, మేడారం, తాడ్వాయి, రోడ్లలో కూడా మరమ్మతు పనుల చేపడుతామని అన్నారు. ములుగు మండలంలోని ఇంచర్ల సమీపంలో ఉద్యానవన శాఖకు చెందిన ప్రభుత్వ భూమిని పర్యాటక శాఖకు కేటాయించమని అందులో ట్రైబల్ విలేజి నిర్మాణ పనులను చేపడతామని పేర్కొన్నారు. బండారుపల్లి గ్రామంలో అత్యధికంగా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయనే విషయం తమ దృష్టిలో ఉందని, సర్వే నిర్వహించి అన్ని భూములను స్వాధీనపరుచుకుంటామని కలెక్టర్ తెలిపారు. వచ్చే నెలలో డబుల్ బెడ్రూంల నిర్మాణానికి నిధులు మంజూరు కానున్నట్లు కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య వివరించారు. అనంతరం కలెక్టర్ జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో డీపీఆర్వో రఫిక్, విలేకరులు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**భూపాలపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త**



తపాలశాఖకు సంబందించిన పొదుపు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్ కోరారు. గణపురం మండలం చెల్పూర్ సబ్ పోస్టాఫీస్ ఆవరణలో బుధవారం ఎంపికేబివై, ఎస్ఏఎస్ ఏజంట్‌లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ పొదుపు పథకాలు సుకన్య సంవృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, రికరింగ్ డిపాజిట్, ఫిక్స్‌డ్ డిపాజిట్, జీవిత భీమా పాలసీలతో పాటు ఇతర సదూపాయాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చూడాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు పోసా ్టఫీస్ అందుబాటులో ఉంటుందని, పొదుపు అవకాశాలను ప్రతి ఒక్కరు భవిష్యత్ కోసం సద్వినియోగం చేసుకోవాలన్నారు. పొదుపు అవకాశాల కోసం ప్రజలు ముందుకు సాగాలనాన్నరు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ కిరణ్, ఎంఒ వనకుమార్ పాల్గొన్నారు.

## గ్రంధాలయాలతో పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

**జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు**



**మహబూబాబాద్ రూరల్, నవంబర్ 16, ప్రభాతవార్త:** నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు, నిరుద్యోగులకు గ్రంధాలయాలు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంధాలయ సంస్థ 55వ జాతీయ వారోత్సవాలలో భాగంగా చైర్‌పర్సన్ పాల్గొని మాట్లాడుతూ గ్రంధాలయాన్ని పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉందని, అందుకు ప్రతి ఒక్కరు గ్రంధాలయానికి వచ్చి క్రమశిక్షణతో చదువుకొని వారి విజ్ఞానాన్ని పెంచుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు పెద్ది సైదులు, నిమ్మల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేరస్తులు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్**



**మహబూబాబాద్, ప్రభాతవార్త:** ప్రతి కేసుపై పై అధికారుల పర్యవేక్షణ ఉండాలని, నేరాన్ని చేధించడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని, సమాచార వ్యవస్థలను పెంపొందించుకొని నేర నిరూపణకు సాక్ష్యాదారాలను పకడ్బంధీగా సేకరించి నేరస్తులకు శిక్ష పడేలా చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ కేసులు పెండింగ్‌లో ఉండటానికి గల ముఖ్య కారణాలను, కేసుల యొక్క పరిస్థితులను తెలుసుకొని పెండింగ్‌లో ఉన్న కేసులను సంబంధిత అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మహిళలు, పిల్లల రక్షణ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని, పోక్సో కేసులలో ఎస్సీ, ఎస్టీ కేసులలో పూర్తి సాక్ష్యులతో దర్యాప్తు చేసి నేరస్తులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీలు సదయ్య, రఘు, రమణ బాబు, సిఐలు సతీష్, ఫణీందర్, మోహన్, శ్రీనివాస్, సతీష్, రవికుమార్, సత్యనారాయణ, సాగర్, బాలాజి, యాసిన్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వంగడాలతో సాగు చేయాలి

**దుగ్గొండి, నవంబర్ 16, ప్రభాతవార్త**

రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే మేలైన పంటలు వస్తాయని ఉద్యానవన శాఖ జిల్లా అధిక ఆరి సస్యరక్షణ కోఆర్డినేటర్ కృష్ణరెడ్డిలు అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో కేంద్రీయ, సమగ్ర, సస్యరక్షణ కేంద్రం, జీడిమెట్ల హైదరాబాద్ ఆధ్వర్యంలో రైతుబడి క్షేత్రీయ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు విత్తే ముందు మంచి విత్తనాలు ఎంపిక చేసుకొని పెడితే నాణ్యమైన పంటలు వస్తాయన్నారు. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలన్నారు. రైతులు పంటలపై మందులు పిచికారి చేసే ముందు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. రైతులు వేప నూనె ట్రైకో దర్మ మందులు సబ్సిడిలో అగ్రికల్చర్ కార్యాలయానికి వచ్చే విధంగా చేస్తామన్నారు. అనంతరం మిరప పత్తిపంటలపై సమగ్ర సస్యరక్షణ కార్యక్రమాన్ని చేపట్టి నివారణ చర్యలు ఎలా చేయాలి రైతులకు వివరించారు. రైతులు వ్యవసాయం సాగు చేసే ముందు సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. అనంతరం రైతులకు బ్యాగులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అధికారి రవిశంకర్, ఏవో దయాకర్, స్థానిక సర్పంచ్ మోడెం విద్యాసాగర్, ఏరువాక సాగు సైంటిస్టు అనిల్ కుమార్, ఉద్యానవన శాఖాధికారి తిరుపతి, ఏఈవో రాజేష్, రైతు సంఘం అధ్యక్షులు నరహరి రాజ్‌కుమార్‌రెడ్డి, రైతులు సదానందం, శోభన్‌బాబు, కర్ణాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రమణారెడ్డి, కుమారస్వామి, అశోక్, రవికుమార్, ఇంద్రారెడ్డి, మహిళా రైతులు, సునిత, రజిత, మంజుల, జ్యోతి, సంధ్య, సరిత, తదితరులు పాల్గొన్నారు.



## మహిళ, షీ టీమ్ ఠానాల్లో సౌకర్యాలు మెరుగు పర్చాలి



**వరంగల్ క్రైమ్ నవంబర్ 16ప్రభాతవార్త:** కమీషనరేట్ పరిధిలోని వరంగల్ షీ టీం, అర్బన్ మహిళా పోలీస్ స్టేషన్ ను బుధవారం అదనపు డిసిపి పుష్పారెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ రంగంపేటలోని షీటీం, అర్బన్ మహిళ పోలీస్ స్టేషన్‌లోని వసతులపై, సిబ్బంది నిర్వహించే విధులపై సమన్మయం పాటించాలని అన్నారు. ఈ రెండు పోలీస్ స్టేషన్లలో బాధితులకు సరైన సౌకర్యాలు కల్పించాలని స్నేహ పూర్వకంగా వ్యవహరించి సమస్యలు పరిష్కారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసిపి కలకోట గిరికుమార్, మహిళా స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఉస్మాన్, షీటీమ్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ వై.సంజీవ రావు, రమేష్, బాబులాల్ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐలతో పాటు ఇతర సిబ్బంది ఉన్నారు.

## తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ అడ్డా ప్రారంభం

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ జిల్లాలోని హెడ్ పోస్టాఫీస్ జంక్షన్ వద్ద తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ అడ్డా ప్రారంభోత్సవం బుధవారం వరంగల్ హెడ్ పోస్టాఫీస్ జంక్షన్ వద్ద తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ హెడ్ పోస్టాఫీస్ నుంచి శంభునిపేట అడ్డాను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పోరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, గందె కల్పన నవీన్ విచ్చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు చింతాకుల సునీల్, టి. రమేష్ బాబు, మాజీ కార్పోరేటర్ జారతి రమేష్, వరయోగుల శ్రీనివాస్, ఇప్ప ఆదినారాయణలతో పాటు తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు బోళ్ళ ఈశ్వర్, అధ్యక్షులు ఎండీ సలీం ఉపాధ్యక్షులు మాషూక్, కార్యదర్శి ఎదురుకుంట్ల శివ, పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్స్, టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రౌడీషీటర్ల పై నిఘా పెంచాలి

## వరంగల్ పోలీసు కమీషనర్ డా. తరుణ్ జోషి

**వరంగల్ క్రైమ్ నవంబర్ 16ప్రభాతవార్త:**

గ్రేటర్ వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల కదలికల పై ప్రత్యేక నిఘా వుంచాలని వరంగల్ పోలీస్ అధికారులకు సూంచిచారు. వెస్ట్ జోన్ పరిధిలోని జనగాం, స్టేషన్ ఘన్ పూర్ డివిజనల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక నేర సమీక్షా నిర్వహించారు. జనగాం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఈ సమావేశంలో డివిజన్ల పోలీసుల పనీతీరు, నమోదైన కేసుల వాటిని ప్రస్తుత స్దితి గతులపై స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జనగాం స్టేషన్ ఘాన్ పూర్ డివిజన్ల పరిధిలో రౌడీషీటర్ల ప్రస్తుత స్దితి గతులతో పాటు వారి ప్రస్తుత నివాసం ఎక్కడ, అదాయ వనరులు ఏమిటి అనే వాటి పై సమీక్షా జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అధికారులు తమ నేరాలు ముందస్తూ చర్యలు తీసుకోవడం అవసరమని ఇందు కోసం పెట్రో లింగ్ నిర్వహిచాలని, విజుబుల్ పోలీసింగ్ ద్వారా శాంతి భద్రతలపై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని. పగలు రాత్రుళ్ళు పెట్రోలింగ్ నిర్వహించే పోలీస్ అధికారులు గతంలో నేరాలకు పాత నేరస్తులను తనఖి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వెస్ట్ జోన్ డిసిపి సీతారం, జనగాం, ఘన్పూర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపిలు దేవేందర్ రెడ్డి, రఘచందర్, తిరుమల్ జనగామ పట్టణ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సంతోష్, ఘన్‌పూర్ ఇన్స్‌పెక్టర్ రాఘవేందర్, సిసిఆర్ బి ఇన్స్పక్టర్ రమేష్ ఎ.ఓ ఇషాక్ తో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గోన్నారు.



## 66వ డివిజన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా తాళ్ళ మధు



**హసన్‌పర్తి నవంబర్16ప్రభాతవార్త:**

గ్రేటర్ వరంల్ హన్మకొండ జిల్లా హసన్‌పర్తి 66వ డివిజన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా తాళ్ళ మధును నియమిస్తూ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారిచేశారు. ఈ సందర్బంగా తాళ్ళ మధు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకుప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. డివిజన్లో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, జిల్లా పార్టీ నాయకత్వనికి లోబడి నడుచుకుంటానని అన్నారు. పార్టీ వైపు యువతను నడిపిస్తానని అధికార పార్టీ వైపల్యాలను ఎత్తి చూపుతూ ప్రజల పక్షాన పోరాటం చేస్తానని ఈ సందర్బంగా తెలిపారు.

## ఈనెల 19న భరోసా కేంద్రం నూతన భవన నిర్మాణంకు శంకుస్థాపన



**వరంగల్ క్రైమ్ నవంబర్ 16ప్రభాతవార్త:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహిస్తున్న భరోసా కేంద్రం నూతన భవన నిర్మాణంకు ఈ నెల 19న రాష్ట్ర మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు శంకుస్దాపన చేయనున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ దా.తరుణ్ జోషి తెలిపారు. అత్యాచారం, పోక్సో కేసుల్లో బాధితులకు సహయ సహకారాలను అందించేందుకు రెండు నెలల కి్రతం నుండి సుబేదారి లోని అద్దె భవనంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ భరోసా కేంద్రం తన కార్యకలపాలను కోనసాగిస్తోంది. ప్రభుత్వ అదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రాల నిర్వహణకు నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ర కనబర్చడంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైతం భరోసా కేంద్రం నూతన భవన నిర్మాణంకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది. దీనితో ఇంటిగ్రేటేడ్ సపోర్ట్ సెంటర్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్ర న్స్ అధ్వర్యంలో జెబిని ఎడిబెల్స్ అండ్ ఫ్యాట్ ప్రైవేటు కంపెనీ సహకారంతో వరంగల్ రంగంపెట్ లోని పోలీస్ లైన్స్‌లో భరోపా కేంద్రం నూతన భవన నిర్మాణం చేపట్టేందుకు అధికారులు సుముఖత వ్యక్తం చేయడంతో భవన నిర్మాణం చేపట్టే స్దలాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అదనపు డిసిపి పుష్పారెడ్డి సంభంధిత అధికారులతో పరిశీలివచారు.

## గాయపడిన కార్మికున్ని పరమార్శించిన ఎండి సాదిక్

**మామునూర్ నవంబర్ 16ప్రబాతవార్త:**

భవణ నిర్మాన రంగంలో పనిచేస్తున్న కార్మికుడు మాదారపు బుజ్జన్న సెంట్రింగ్ చేస్తున్న క్రమంలో ప్రమాదవ శాత్తు గాయపడడం జరిగింది. బిఎన్ఆర్‌కెఎస్ సుభేధారి అడ్డ కార్మికుడు బుజ్జన్నను జిల్లా అధ్యక్షుడు ఎండి సాధిక్ ఆద్వర్యంలో సంఘకార్మి నాయకులు పరమార్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు మినుగు రవి, సుభేధారి అడ్డ కార్మిక సంఘం నాయకులు హర్షం రాంకి, కుమార్, హర్షం రవి, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు,

## బెస్తం చెరువు ప్రభుత్వ భూములు కబ్జా దారుల చేతిలోకి

### రంగాసాయిపేట ఏరియా కార్యదర్శి సాగర్



**మామునూర్ నవంబర్ 16ప్రబాతవార్త:**

వరంగల్ రంగాశాయిపేట ఏరియా కమిటీ అధ్వర్యంలో సిపిఎం బృందం తో కలని ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ మెస్తం చెరువుకు సంబంధించిన శిఖం భూములకు సంబంధించిన 241 సర్వే నెం. గల భూములు తిమ్మాపూర్ శివర్లో సుమారు 105 ఎకరాల భూమి అందులో 2 ఎకరాల భూమిని సబ్ స్టేషన్‌కి ప్రభుత్వం కేటాయిచడం జరిగింది. మిగితా 103 ఎకరాలు చెరువు శిఖం కింద ఉండాలి కాని 2 ఎకరాలు సబ్ స్టేషన్‌కి కేటాయిచ్చినంక కూడా కొంత మంది వ్యక్తులు రాజకియ పలుకుబడి కలిగినోళ్ల సబ్ స్టేషన్ భూమిని సైతం రాత్రికి రాత్రే కనీలు ఏర్పాటు చుశారు. ప్రభుత్వ మాత్రం ఏ మాత్రం పట్టించుకోకుండ వ్యవహనిస్తున్నారు. బెస్తం చెరువు భూములన్ని కాపాడివాల్సిన బాధ్యతరెవిన్యూ అధికారులది, ప్రభుత్వానిది కాబట్టి ఈ భూమిని కాపాడి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు.ఈ భూముల మీద కలెక్టర్ జోక్యం చేసుకొని స్దానిక ఎంఆర్వో, ఆర్డివో కూడా జోక్యం చేసుకోని ఈ భూములని కాపాడాలని కోరారు. మీరు కాపాడలేని యెడల సిపిఎం పార్టీ తరుపున మేము రంగంలోకి దిగి ప్రజలని సమీకరించి ఈ భూములని మేమే కాపాడుతాము అని ప్రభుత్వన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు గణేపాక ఓదెలు, మాలోతు ప్రత్యూష, సాంబమూర్తి, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నట శేఖర మృతికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అధ్యక్షులు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

ఆంధ్ర, తెలంగాణ ప్రజల అభిమాన నటుడు, సూపర్‌స్టార్ నటశేఖర కృష్ణ అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతి తెలిపిన కృష్ణ ప్రజాశక్తి, మహేష్‌బాబు వరంగల్ జిల్లా అధ్యక్షులు గందె నవీన్ కుమార్. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ ఐదు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానలో ఎన్నో సందేశాత్మక చిత్రాలలో నటించడమే కాకుండా నిర్మించిన మహా మహా నటుడని ఆయన అన్నారు. నటనే కాకుండా ఆయన సొంత ఊరు అయిన బుర్రిపాలెంను ఎంతో అభివృద్ధి పరిచిన వ్యక్తిగా అంతే కాకుండా ఎంతో మంది నిరుపేదలకు వైద్యం అందిస్తూ ఆర్థికంగా కూడా సహకారాలు అందించిన మహావ్యక్తి కృష్ణ అని, ఇలా అభిమానులను దుక్క సాగరంలో విడిచి ఆయన వెళ్లిపోవడం దురదృష్టకరమని ఆయన విచాణ వ్యక్తం చేశారు. అంతేకాకుండా 1980లో కృష్ణ భ్యూటీ స్టార్ అసోసియేషన్ స్థాపించి, క్రిష్ణ ప్రజాశక్తి ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని, 1999లో మహేష్ బాబు యువసేన స్థాపించి నిరుపేదలకు వైద్యంతో పాటు, అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేస్తూ ఇంతటి మహానటుని అంత్యక్రియలు మహాప్రస్థానంలో జరపడం బాధాకరమని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌లకు మహా నటుడికి గుర్తింపుగా హైదరాబాద్‌లో కొంత స్థలాన్ని కేటాయించి ,వారి పేరు మీద గుడి పార్కుగాని, అభిమానులమందరం కలిసి నిర్మించుకునే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో కృష్ణ అభిమాన నాయకులు, మహేష్ బాబు యువసేన పాల్గొన్నారు.






## 18న వీరభద్ర దేవస్థానం దుకాణ వేలం పాటలు

**భీమదేవరపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త**



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్రస్వామి దేవస్థానం దుకాణ వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈఓ కిషన్ రావు తెలిపారు. ఈ నెల 18న కొత్తకొండ వీరభద్ర దేవస్థానం 20, 23 జాతర జనవరి మాసంలో ప్రారంభ కానున్న అందున జాతరలో కొబ్బరికాయలు కోరమీసాలు గుమ్మడి కాయలు అమ్ముకునే హక్కు పార్కింగ్ నడుపుకొనుటకు కొబ్బరి ముక్కలు సేకరించుటకు వేలం పాటులు నిర్వహిస్తున్నట్లు ఈఓ తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు ధరావత్ సొమ్ము యాభై శాతం డిడి రూపంలో చెల్లించాలని వారి ఆధార్ కార్డు చెక్కులను జమనాత్ దార్ల చెక్కులను వెంట తీసుకొని రావాలని ఈఓ తెలిపారు.

## అసంక్రమిత వ్యాధి నివారణకు మందుల కిట్ల పంపిణీ



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 24వ డివిజన్ పరిధిలోని ఎల్లం బజార్‌లో అసంక్రమిత వ్యాధుల మందుల కిట్లను అర్బన్ ఫామిలీ వెల్ఫేర్ వారి ఆధ్వర్యంలో స్థానిక కార్పోరేటర్ ఆకుతోట రామ తేజస్వినీ శిరీష్ చేతుల మీదుగా స్థానికులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పోరేటర్ ఆకుతోట తేజస్వి శిరీష్ మాట్లాడుతూ షుగర్, రక్తపోటుకు సంబంధించిన మందులు ఈ కిట్‌లో ఉంటాయని తెలిపారు. అసంక్రమిత వ్యాధుల సంఖ్య మారుతున్న ఆహారపు అలవాట్లతో క్రమంగా పెరుగుతుందని వాటి నివారణకు ప్రభుత్వం ఎన్సిడీ కార్యక్రమాల ద్వారా వైద్య శిభిరాలను ఏర్పాటు చేస్తుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో వ్యాధులకు గురైన వారికి ఈ కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా నెల నెల ఎన్సీడీ ఆధ్వర్యంలో వైద్య శిభిరాలను ఏర్పాటు చేస్తూ రక్తపోటు షుగర్‌కు సంబంధించిన ఈ కిట్లలో నెలకు సరిపోవు మందులుంటాయని వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడాలని స్థానిక ప్రజలకు కార్పోరేటర్ సూచించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ ఎన్సీడీ పరీక్ష ద్వారా రోగులను గుర్తించి ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీడీ స్టాఫ్ నర్స్ ఆర్. భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం మెర్రీ,ఆశా కార్యకర్తలు నదియా, ఎం. అనిత, రాణి, మరియా తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు బిజేపి అసెంబ్లీ కన్వీనర్‌గా పొట్టి శ్రీనివాస్

**వరంగల్ నవంబర్16 ప్రభాతవార్త:**

వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్‌గా పొట్టి శ్రీనివాస్ గుప్తాను నియమిస్తూ రాష్ట్ర బిజేపి అధ్యక్షుడు బండి సంజయ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా వరంగల్ తూర్పు బిజేపి ఇంచార్జి కుసుమ సతీష్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసి అబినందనలు తెలిపారు. అనంతరం ఆయన పొట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు పాతిక సంవత్సరాలుగా చేసిన సేవలకు దక్కిన గౌరవమని దీనితో భాద్యత మరింత పెరిగిందని నియోజక వర్గంలో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని అన్నారు. వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్‌గా నియామకానికి సహాకరించిన రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సతీష్ బాబును కలిసిన వారిలో జిల్లా ప్రదాన కార్యదర్శి బాకం హరిశంకర్, తుమ్మ రమేష్ తదితరులు ఉన్నారు.



జనగామ వార్త

## కేజీబీవీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

*జఫర్‌గడ్, నవంబరు16 (ప్రభాతవార్త) :*

కస్తూర్బా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ కేజీబీవీ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా




ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్.రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి రెగ్యులర్ సిబ్బందిగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని సమాన పనికి సమానవేతనం చెల్లించాలని గురుకుల ఉపాధ్యాయులతో సమానంగా జీతభత్యాలు చెల్లించాలని 27సాధారణ సెలవులు, పిల్లల సంరక్షణ సెలవులు, హెస్టరెక్టమీ సెలవులు కల్పించాలని సర్వీస్, సెలవు నిబంధనలు రూపొందించి అమలుచేయాలని, రాత్రి విధుల నుంచి తొలగించి కేర్ టేకర్లను నియమించాలని, ఆరోగ్యకార్డులను అమలు చేయాలన్నారు. ఆదర్శ పాఠశాలల హాస్టల్ నిర్వహణ బాధ్యతలను తొలగించాలని పార్ట్‌టైం ఉద్యోగులను ఫుల్‌టైమ్ ఉద్యోగులుగా గుర్తించి వేతనాన్ని పెంచాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షులు కొమురెల్లి, కౌన్సిలర్ మధు, మండల బాధ్యులు సురేష్‌బాబు, కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వప్న, ఉపాధ్యాయునీలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ కడియం

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు16 (ప్రభాతవార్త) :*

హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు సమర్పించారు. అదేవిధంగా మండలంలోని నమిలిగొండ గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టు లేకపోవడంతో వానకాలం రోడ్డుపై నీటి ప్రవాహంతో గ్రామంలోకి వెళ్లాలంటే గ్రామస్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కల్వర్టు నిర్మాణం విషయం నమిలిగొండ ఎంపీటీసీ రజాక్ యాదవ్ ఈసందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్‌పార్టీ జిల్లా నాయకులు రాపోలు మధుసూదన్‌రెడ్డి, తమ్ముడపల్లి సర్పంచ్ సుధాకర్‌బాబు, రాజేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా గిరిజన విద్యుత్‌ఉద్యోగుల సంక్షేమసంఘం నియామకం

**-జిల్లా అధ్యక్షులుగా వాంకుడోత్ విజయ్‌కుమార్**

**- ప్రధాన కార్యదర్శిగా భూక్య చంద్రభాన్**

*జనగామ టౌన్, నవంబరు16 (ప్రభాతవార్త) :*

జనగామ జిల్లా గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం జనగామ జిల్లాకేంద్రంలోని సూర్యాపేట రోడ్‌లోని ఎస్ఎంఆర్ గార్డెన్‌లో బుధవారం జరిగిందని గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రీజనల్ సెక్రటరీ భూక్యచంద్రబాన్ తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా టీఎస్ఎన్‌పీడీసీఎల్ కంపెనీ ప్రధాన కార్యదర్శి అజ్మీర శ్రీరామ్‌నాయక్, కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.హుస్సేన్‌నాయక్ ఎన్నికల అధికారిగా వారి పర్యవేక్షణలో జనగామ జిల్లా బాడీ, జనగామ డివిజన్ బాడీ, ఘన్‌పూర్ డివిజన్ బాడీ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. సమావేశంలో అజ్మీర శ్రీరామ్‌నాయక్ మాట్లాడుతూ మనకు రావాల్సిన గిరిజన జాతి హక్కుల గురించి ధైర్యంగా ఎదుర్కొని పోరాడుతూ ఐక్యంగా ఉండి కలిసికట్టుగా ఉండాలని కోరారు.

**-జనగామ జిల్లా నూతన బాడీ..:**

జిల్లా అధ్యక్షులుగా వాంకుడోత్ విజయ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్య చంద్రభాన్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా బి.నాగరాజు, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి.బాలు, వైస్ ప్రెసిడెంట్‌గా బి.లక్పతి, కోశాధికారిగా ఎ.శ్రీధర్, ప్రచార కార్యదర్శిగా జి.ఈర్య, ముఖ్య సలహాదారుగా బి.జవహర్‌లాల్‌ను ఎన్నుకున్నారు.



**- జనగామ డివిజన్‌బాడీ..:**

అధ్యక్షులుగా ఎల్.రాంధాన్, కార్యదర్శిగా టి.సురేష్‌నాయక్, ట్రెజరర్‌గా ఎం.కృపావతి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా జి.సుందర్, అదనపు కార్యదర్శిగా ఎం.నరేందర్, ప్రచార కార్యదర్శిగా జి.రవి, ఉపాధ్యక్షులుగా బి.ఝాన్సీ, ముఖ్యసలహాదారుగా జి.హనుమ ను ఎన్నుకున్నారు.

**- ఘన్‌పూర్ డివిజన్ బాడీ..:**

అధ్యక్షులుగా ఎల్.రామాచారి, ప్రధాన కార్యదర్శిగా ఎల్.అనిల్, ట్రెజరర్‌గా ఎల్.బాలాజీ, కార్యనిర్వాహక అధ్యక్షులుగా శ్రీను, ప్రచార వెంకన్న, జాయింట్ సెక్రటరీగా వాసు, వైస్ ప్రెసిడెంట్‌గా ఎల్.యాకూబ్, అదనపు కార్యదర్శిగా జి.కిషన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సమావేశంలో కుమార్, తిరుపతి, బిచ్చనాయక్, సంతోష్, రాము, బిక్షపతి, చందన్, రామస్వామి, వీరన్న, అరవింద్, రవీందర్, మోహన్‌కిషన్, కౌసల్య, రమా, రఘు, హుస్సేన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజయ్య

*లింగాలఘణపురం, నవంబరు16 (ప్రభాతవార్త) :*

మండలంలోని నవాబుపేట గ్రామంలోని నవాబుపేట రిజర్వాయర్‌లో రాష్ట్ర ప్రభుత్వ మత్స్యశాఖ ఆధ్వర్యంలో వందశాతం సబ్సిడీతో ఉచితంగా పంపిణీ చేస్తున్న 5లక్షల పదివేల చేపపిల్లలు, 2లక్షల 55వేల రొయ్యపిల్లల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య బుధవారం నవాబుపేట రిజర్వాయర్‌లోకి వదిలారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 75సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఏనాడు ఏ ప్రభుత్వం కూడా ముదిరాజులకోసం ఏమీచేయలేదని, ఏడున్నర సంవత్సరాల కాలంలో సీఎం కేసీఆర్ ముదిరాజ్‌లకోసం వారి ఆర్థిక పరిపుష్టి సాధించడానికి అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. ముదిరాజులకోసం ఉచిత చేపపిల్లలు, ఉచిత రొయ్యపిల్లలు పంపిణీ చేయాలనే ఆలోచన రావడం నిజంగా దేవుడు కల్పించిన సంకల్పంగా భావిస్తున్నట్లు తెలిపారు. ముదిరాజులకు అనుబంధంగా ఉన్న తెనుగల, గంగపుత్ర, ముత్తరాశి అనే పేర్లు ఉన్నప్పటికీ వారి కులవృత్తి చేపలుపట్టడమే కాబట్టి వారు కులవృత్తితోపాటు చిన్నచిన్న వ్యాపారాలకు అలవాటుపడి విద్యాపరంగా సామాజికపరంగా ఆర్థికంగా వెనుకబడ్డారనే ఉద్దేశంతో ముఖ్యంగా ముదిరాజ్‌లను ఆదుకోవాలనే ఆలోచనతో మిషన్ కాకతీయ ద్వారా 46వేల చెరువుల పునరుద్దరణ చేయడం, చెరువుకట్టలు మరమ్మతు చేయడం లాంటి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం పలు సందర్భాల్లో అభినందించినప్పటికీ ఈ వర్గాల నిర్వహణకోసం ఒక్కరూపాయి ఇవ్వకున్నా కూడా సీఎం కేసీఆర్ ప్రభుత్వ నిధులతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, జూడిద జయ రాజేశ్వరి, తీగల సిద్దుగౌడ్, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ వర్క్స్ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, దిశకమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ, దూసరి గణపతి, కదారి కృష్ణ, రంపె కుమార్, చింతల రాములు, చింతల వెంకన్న, ఈర్ల మల్లేశ్, ముదిరాజ్ కులస్తులు, అధికారులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు16 (ప్రభాతవార్త) :*

జనగామ ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలోని రిజర్వాయర్ కట్టమీద తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వాల్‌పోస్టర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెబోయిన అశోక్, రాష్ట్ర కార్యదర్శి గొడుగు శ్రీనివాస్, జిల్లా ఇన్‌చార్జి బొజ్జనారాయణ పాల్గొని వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో నీలగట్టయ్య మాట్లాడుతూ ఈనెల 21న ప్రతీ గ్రామంలో మత్స్యకార్మికులందరు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా ఎగురవేసి ముదిరాజ్‌ల ఐక్యతను చాటి చెప్పాలన్నారు. ముదిరాజ్ జాతి సమగ్రాభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ బండప్రకాష్ నాయకత్వంలో ముదిరాజుల జాతి అభివృద్ధికొరకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్లసదానందం, రాష్ట్ర యువజన నాయకులు గోరంట్ల యాదగిరి, జిల్లా నాయకులు పెసరు సారయ్య, మండల అధ్యక్షులు నీల లింగం, మునిగల వెంకటేశ్వర్లు, రేగుల రాకేష్, గోనెల అనిల్, వెంకటాద్రి, పొన్నం నాగరాజ్, కుంభం రాజయ్య, గోనెల శ్రీను, వెంకన్న, కిష్టయ్య పాల్గొన్నారు.



## ధరణి పోర్టల్ సమస్యలను పరిష్కరించాలి

*జఫర్‌గడ్, నవంబరు16 (ప్రభాతవార్త) :*

ధరణి పోర్టల్ సవరించి రైతులందరికి పట్టాదారు పాసుపుస్తకాలు అందించకపోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందునాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ధరణి పోర్టల్ని సవరించి రైతులందరికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జఫర్‌గడ్ మండలకేంద్రం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య మాట్లాడుతూ ధరణి




పోర్టల్‌ను సవరించి సరళంగా రైతులందరికి ఉపయోగపడేవిధంగా అందుబాటులోకి తెచ్చి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని, పట్టాదారు పాసుపుస్తకంలో దొర్లినటువంటి అక్షర దోషాలను సరిచేసుకునే అవకాశం కల్పించాలని ఫీల్డ్ ప్రకారం సర్వే నిర్వహించి పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు అందేవిధంగా చూడాలని పట్టాభూములను అసైన్డ్ ప్రభుత్వ భూములు నమోదైన వాటిని సరిచేసి రైతులకు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని కోరారు. రైతుల భూములు లావునిపట్టాగా అసైన్ పట్టాగా ఇనాం పట్టాగా తప్పుడుగా నమోదు కావడంవల్ల బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదని కావున ధరణి పోర్టల్‌ను సవరించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎండి.షబానా, నక్క యాకయ్య, సమ్మయ్య, యాతం సమ్మయ్య, కాట సుధాకర్, రైతుసంఘం నాయకులు గుండెబోయిన రాజు, శంషుద్దీన్ పాల్గొన్నారు.

# గిరిజనులకు పరికరాల పంపిణీ

పలిమెల(కాటారం), నవంబర్ 16, (ప్రభాతవార్త)

పలిమెల మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం సీఆర్పీఎఫ్ డి కంపనీ 58వ బెటాలియన్ సివిక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ విద్యాధర, అసిస్టెంట్ కమాండెంట్ కేవీ ప్రసాద్, కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, మహాదేవ్‌పూర్ సీఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పేదలకు వంట సామాగ్రి, క్రీడాకారులకు ఆట వస్తువులు, సోలార్ లైట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ రక్షణ, అభివృద్ధి మా బాధ్యత అని ఏ అవసరం ఉన్నా సహాయం అందించటంలో ముందుంటామని వెల్లడించారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న ఆడ, మగ పిల్లలు సీఆర్పీఎఫ్‌లో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ ఎస్ఐ సుబ్బరాజు, మహాదేవ్‌పూర్ ఎస్ఐ రాజ్‌కుమార్, కాళేశ్వరం ఎస్ఐ లక్ష్మణ్‌రావు, పలిమెల సర్పంచ్ జువ్వాజి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.




## కొయ్యూర్ పోలీస్‌లకు కొత్త మొబైల్ నెంబర్లు

మల్హర్ రావు, నవంబర్ 16, (ప్రభాతవార్త)

మండలంలోని కొయ్యూరు పోలీస్‌స్టేషన్ మొబైల్ నెంబర్‌ను మార్చినట్లు నేటి నుండి కొత్త నెంబర్‌లు అందుబాటులో ఉంటాయని కొయ్యూర్ ఎస్ఐ తనుగుల సత్యనారాయణ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ నెంబర్ 8712658118, పోలీస్‌స్టేషన్ నెంబర్ 8712658140 నూతనంగా కేటాయించినందున ప్రజలు గమనించాలని కోరారు.

## మృత కుటుంబానికి పరామర్శ

మల్హర్ రావు, నవంబర్ 16, (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన తాడిచర్లకు చెందిన కొట్టే రాజేశం తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంథని నియోజక వర్గ ఇంచార్జీ పుట్ట మధు ఆదేశాల మేరకు మండల టిఆర్ఎస్ నాయకులు బుధవారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాఘవరెడ్డి, తోట జనార్ధన్, పీఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్‌రావు, నాయకులు గోపాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు సమరభేరికి తరలిరావాలి

రేగొండ, నవంబర్ 16, (ప్రభాతవార్త)

మాల మహానాడు విజయభేరికి అధిక సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు జెల్లి ప్రభాకర్ అన్నారు. రేగొండ మండలంలోని తిరుమలగిరిలో బుధవారం తెలంగాణ మాల మహానాడు గ్రామ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాలలకు అన్యాయం జరుగుతుందని, రాజకీయ అస్తిత్వం కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజులలో మాలలకు ప్రాతినిధ్యం కల్పించాలని, డిసెంబర్ 18న వరంగల్‌లో మాలల సమరభేరి సభ నిర్వహించటం జరుగుతున్నందున పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు పసుల అశోక్, మండల అధ్యక్షుడు మండల తిరుపతి పాల్గొన్నారు.అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా రౌతు వెంకటస్వామి, ఉపాధ్యక్షుడుగా మండల అయిలుస్వామి, ప్రధానకార్యదర్శిగా మండల శంకర్, సహాయ కార్యదర్శిగా మ్యాదరి ప్రశాంత్, కోశాధికారిగా మ్యాదరి వెంకటస్వామి, కార్యవర్గ సభ్యులుగా భద్రయ్య, నవీన్, సుమన్, లింగయ్య, రాజేందర్, భరత్, సారంగపాణి, సాంబయ్య, సంపత్, నర్సయ్య, సుధాకర్, శంకర్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## ఉత్తమ ఫలితాలు సాధించాలి

ముగుళ్లపల్లి, నవంబర్ 16, (ప్రభాతవార్త)



తరగతి గదిలో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించాలని మోడల్ స్కూల్ రాష్ట్ర సంయుక్త సంచాలకులు సరోజినిదేవి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండలంలోని మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, విద్యాబోధన తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని, విద్యార్థులు ఉన్నత చదువులు చదివే విధంగా విద్యాబోధన సాగించాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు పరిశీలించారు. ఆమె వెంట సెక్టోరియల్ అధికారి లక్ష్మణ్, ప్రిన్సిపాల్ హైమావతి, రమేష్ పాల్గొన్నారు. మోడల్ స్కూల్‌లో అవర్ బేసిక్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంచాలకులు సరోజినిదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపి, దేవేందర్, రాజ్‌కుమార్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ కాలు ఏర్పాటుకు సహాయం

రేగొండ, నవంబర్ 16, (ప్రభాతవార్త)

రేగొండ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన నాంద్రే రాంబాబు ప్రమాదవశాత్తు కాలు నుజ్జునుజ్జు కాగా నడవలేని స్థితిలో ఉండగా ఈ విషయం తెలుసుకున్న ఎంఎల్సీ సిరికొండ మధుసూదనాచారి ప్రత్యేక చొరవతో కృత్రిమ కాలు ఏర్పాటు కోసం రెండు లక్షల యాభై వేల సహకారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయిన వినోద్‌కుమార్, సదానందం, లెంకల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములపై సర్వే

కాటారం, నవంబర్ 16, (ప్రభాతవార్త)

కాటారం మండలంలోని కొత్తపల్లి, గుమ్మల్లపల్లి, ఇప్పలపల్లి హాబీటేషన్‌లలో బుధవారం ఎఫ్ఆర్‌సి కమిటీల ఆధ్వర్యంలో పోడు విషయంలో గ్రామ సభలు నిర్వహించారు. పోడు హక్కుల చట్టం 2005 ప్రకారం 13 డిసెంబర్ 2005 కన్నా పోడు చేసుకుంటు సాగు చేసుకుంటున్న వారికి హక్కు పత్రాలను ఇవ్వడం కోసం సర్వే చేపట్టారు. సంబందిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసం షీ టీం

కాటారం, నవంబర్ 16, (ప్రభాతవార్త)

మహిళల భద్రత కోసమే షీ టీంలను ఏర్పాటు చేయటం జరిగిందని, విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని షీ టీం ఎస్ఐలు ఉర్మిళ, శ్రీలత అన్నారు. షీటీం సీఐ అజయ్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్‌లో విద్యార్థి విద్యార్థులకు షీ టీం ఉపయోగాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు, కరస్పాండెంట్ కార్తీక్‌రావు, ప్రిన్సిపాల్ కృషిత, షీ టీం సిబ్బంది దేవేంద్ర, సాజిద్ అలీ, నరేష్, ఇర్ఫాన్ అలీ పాల్గొన్నారు.

# కాటారం వార్త

## కలికోటపల్లిలో పోడు రైతుల నివేదిక గ్రామ సభలు

టేకుమట్ల, నవంబర్ 16, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్ళపల్లి గ్రామ శివారు కలికోటపల్లిలో గత కొన్ని సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేస్తూ జీవనం గడుపుతున్న రైతుల తుది నివేదికను తయారు చేసి సంబంధిత ఉన్నతాధికారులకు పంపినట్లు ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి తెలిపారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్ళపల్లి గ్రామ శివారు కలికోటపల్లిలో పోడు భూములు తుదిని వేదిక సర్వే జాబితాను సంబంధిత అధికారుల సమన్వయంతో ఏర్పాటు చేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా గత కొన్ని సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేస్తున్న రైతులందరికీ పట్టాదారు పాసు పుస్తకాలు వస్తాయని ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వై రామారావు ఎంపిడివో పనస అనిత, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ విజయలక్ష్మి, స్థానిక సర్పంచ్ నల్లబెల్లి రమా రవీందర్, ఉపసర్పంచ్ పుప్పాల రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్‌కాలనీలో కుక్కల పట్టివేత

కోల్‌బెల్ట్, నవంబర్ 16, (ప్రభాతవార్త)



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని సుభాష్‌కాలనీలో బుధవారం కుక్కలను డాగ్ క్యాచింగ్ సిబ్బంది చేపట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ ఆదేశాల మేరకు కౌన్సిలర్ ముంజపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో కాలనీలోని కుక్కలను డాగ్ క్యాచ్ సిబ్బంది పట్టుకున్నారు. జవాన్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్‌ల పంపిణీ

కాటారం, నవంబర్ 16, (ప్రభాతవార్త)

కాటారం తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం కళ్యాణలక్ష్మి చెక్‌లను ఎంపిపి పంతకాని సమ్మయ్య లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి చీర్ల తిరుమల, ఎంపిటిసీలు జాడీ మహేశ్వరి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తెప్పెల ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## గ్రంధాలయం కోసం బ్యారక్స్ కేటాయింపు

భూపాలపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గ్రందాలయం ఏర్పాటు కోసం భవనంను కేటాయించాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రాకు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ కోరగా సానుకూలంగా స్పందించారు. రెండు రోజుల క్రితం జిల్లా గ్రంధాలయం రేకుల షెడ్డు చిన్నగా ఉందని, గ్రూప్స్‌కు , ఇతర ఎస్ఐ వంటి ఇతర ఉద్యోగాల కోసం చదువుకునేందుకు ప్రత్యేక భవనం కేటాయించాలని బుర్ర రమేష్ కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ సింగరేణి జీఎంతో మాట్లాడి పైలెట్ కాలనీలోని నాలుగు బ్యారక్స్‌ను తాత్కాలికంగా ఇవ్వటం జరిగింది.



కాగా బుధవారం కలెక్టర్ భవేశ్‌మిశ్రా, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్‌లు పరిశీలన చేశారు. తాత్కాలిక బ్యారక్‌లను కేటాయించుటకు సహకరించిన కలెక్టర్‌కు గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత కంటి పరీక్షకు భారీ స్పందన

భూపాలపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త



సీపీఎం జిల్లా కమిటి ఆద్వర్యంలో బుధవారం పట్టణంలోని శ్రామిక భవనంలో నిర్వహించిన ఉచిత కంటీ పరీక్షల శిభిరంకు భారీ స్పందన లభించింది. డాక్టర్ వెంకటస్వామి ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించగా కాలనీకి చెందిన సుమారు 200 మంది పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలు కంటి జబ్బులతో భాదపడుతున్నందున వారి సౌకర్యం కోసం ఈ శిభిరంను నిర్వహించటం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పౌష్టికాహారం లోపం వలన అనేకమంది జబ్బుల బారిన పడుతున్నందున ప్రభుత్వం స్పందించి ఆరోగ్య శిభిరాలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి వెలిశెట్టి రాజయ్య, ఎండి చిన్న రజాక్, పద్మ, చంద్రయ్య, శ్రీరాములు, రవీంద్రాచారి, లక్ష్మి పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాయపర్తి, నవంబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని మైలారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే తెలంగాణ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరకు ధాన్యాన్ని అమ్ముకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. కేసీఆర్ పాలన వ్యవసాయం పండుగల మారిందని తెలిపారు. పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నర్సింహా చార్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ లేతకుల సుమతియాదవ్ రెడ్డి, ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ రైతు కో ఆర్డినేటర్ లేతకుల మాధవరెడ్డి, మండల రైతు డైరెక్టర్ సంధి వంశీధర్ రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ ఆశ్రఫ్ పాషా, బుచ్చిరెడ్డి, రైతులు సత్తిరెడ్డి, పరుపాటి రాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి సంక్షేమ ఫలాలు కేసీఆర్ లక్ష్యం

రాయపర్తి, నవంబర్ 16, ప్రభాతవార్త

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించడమే సీఎం కేసీఆర్ లక్ష్యం అని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్ డబ్ల్యూ ఎస్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం మండలంలోని బురహాన్ పల్లి, జగన్నాథ పల్లి, సన్నూర్, పోతిరెడ్డిపల్లి, జింకురాం తండా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి పథకం నుండి మంజూరు అయిన ఒక లక్ష నూట పదహారు రూపాయాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేద కుటుంబాలకు వరం లాంటిదని అన్నారు. .దేశంలో ఏ రాష్ట్రంలో లేని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నర్సింహా చార్యులు, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచులు సుదూల దేవేందర్, నలమాస సారయ్య, గుడెల్లి శ్రీలతశ్రీనివాస్, సుందర్ నాయక్, పాల్గొన్నారు.



## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎస్పీ

భూపాలపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త



పోలీసులకు స్నేహపూర్వక క్రికెట్ పోటీలను బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఎస్పీ సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిత్యం విధులు నిర్వర్తిస్తూ అవిశ్రాంతంగా పనిచేస్తున్న డిస్ట్రిక్ గార్డ ఉత్సాహం నింపటం కోసం స్నేహ పూర్వక క్రికెట్ పోటీలను నిర్వహించటం జరుగుతుందని అన్నారు. క్రీడలతో మానసికోల్లాసం, రోజు వారి ఒత్తిడిలను అధిగమించటం జరుగుతుందని అన్నారు. ఇలాంటి పోటీల్లో పాల్గొనటం ద్వారా ఆరోగ్యంను పెంపోదించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ రాములు, సీఐ సిహెచ్‌రాజిరెడ్డి, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ జితేందర్‌రెడ్డి, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ సంతోష్, సతీష్, ఆజహర్, ఫసియుద్దీన్ పాల్గొన్నారు.

## కనీస సదూపాయలు కల్పించటంలో విఫలం

కోల్‌బెల్ట్, నవంబర్ 16, ప్రభాతవార్త



సింగరేణి యాజమాన్యం కనీస సదూపాయాలు కల్పించటంలో పూర్తిగా విఫలం అయిందని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య ఆరోపించారు. పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాజమాన్యంకు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల ఆరోగ్యం విషయంలో చూపటం లేదని, దీంతో అనారోగ్యంకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూపాలపల్లి ఏరియాలోని అండర్ గ్రౌండ్ గనులలో త్రాగునీరు, గాలి లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేటికే 5వ గని నుండి వచ్చే నీరు పూర్తిగా బురదమయంగా మారాయని, భూగర్భంలో బ్లాస్టింగ్ వలన ఎస్‌డిఎల్ యంత్రాల నుండి వచ్చే ఆయిల్ పేరుకుపోయి త్రాగునీరు కలుషితం అవుతుందని అన్నారు. గనుల ఆవరణలో కోతుల బెడద అధికంగా ఉందని కార్మికులకు సంబందించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని గట్టయ్య డిమాండ్ చేశారు. నాయకులు దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, రాళ్లబండి బాపు, లింగయ్య, జయశంకర్, రవి, పాల్గొన్నారు.

## మానవ హక్కుల మండలి జిల్లా ఉపాధ్యక్షుడుగా కుమారస్వామి




భూపాలపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త

జాతీయ మానవ హక్కుల మండలి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడుగా వంగ కుమారస్వామిని నియమించారు. భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంకు చెందిన కుమారస్వామి పద్మశాలీ సంఘంతో పాటు సామాజిక కార్యకర్తగా పనిచేస్తుండగా గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడగా నియమించారు. కాగా జాతీయ మానవ హక్కుల మండలి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మొగుళ్ల భద్రయ్య, వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్‌కుమార్, రాష్ట్ర అద్యక్షులు శ్రీనివాసరావు, గ్రేటర్ వరంగల్ అద్యక్షుడు సదానందరెడ్డి, హైకోర్టు ఏజీపి గౌతంకుమార్, ఏజిపి రాము కుమారస్వామికి నియామక పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు.

## చలో డిల్లీకి తరలిన బిఎంఎస్ నాయకులు

భూపాలపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 17ను పురస్కరించుకొని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) భూపాలపల్లి బ్రాంచీ ఉపాధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్ ఆద్వర్యంలో నాయకులు బుధవారం డిల్లీ తరలివెళ్లారు. ఈ సందర్భంగా అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థల్లో విదేశీ పెట్టుబడుల ఉపసంహారణ చేయాలని, ప్రవేటీకరణను ఆపివేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో జరుగుతున్న కాంట్రాక్టీకరణ, ఔట్ సోర్సింగ్ విధానాన్ని వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. బొగ్గు గని కార్మికులకు 11వ వేతన ఒప్పందంను త్వరిత గతిన పూర్తి చేయాలని, బొగ్గు పరిశ్రమలో నియమాకాలను కొనసాగించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు 8 గంటల పనివిధానంను కల్పించి హైపవర్ కమిటీ వేతానాలు చెల్లించాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు సామాజిక భద్రత, పిఎఫ్, పెన్షన్ అమలు చేయాలని, అదే విధంగా వారి కుటుంబాలకు వైద్య సదూపాయం కల్పించాలని, పదవి విరమణ పొందిన కార్మికులకు వైద్య పరంగా కల్పిస్తున్న సీపిఆర్ఎంఎస్ పథకంలో గల లోపాలను సవరించి నగదు రహితంగా మార్చాలని కోరారు. కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సంస్థ సేవలను మెరుగు పరచాలని, తదితర కార్మికుల డిమాండ్ల సాధన కోసం చలో ఢిల్లీ కార్యక్రమంను చేపట్టి పార్లమెంట్ భవన్ వద్ద చేపట్టిన ధర్నాకు అధిక సంఖ్యలో తరలిరావాలని అప్పాని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుజేందర్, కడారి శంకర్, బత్తుల స్వామి, రంగనాయకుల జనార్ధన్, ఎండి యూసుఫ్, ఎం రఘుపతిరెడ్డి, తాండ్ర మొగిలి, అన్నం శ్రీనివాస్, డి నారాయణ, సంతోష్ తదితరులు వరంగల్ రైల్వేస్టేషన్ నుండి డిల్లీకి తరలివెళ్లారు.

# నిరుద్యోగులు ఎంప్లాయిమెంటు కార్డు తీసుకోవాలి

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 16, ప్రభాతవార్త:*

జిల్లాలో అతి కొద్ది మంది మాత్రమే నిరుద్యోగులు ఎంప్లాయిమెంటు కార్డు తీసుకున్నారని ప్రతి ఒక్క నిరుద్యోగి తప్పక ఎంప్లాయిమెంటు కార్డు కలిగి ఉండాలని జిల్లా ఉపాధి కార్యాలయ అధికారి ఆర్డీఎన్వీ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో జారీ అయిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఒక్కసారి ఎంప్లాయిమెంటు కార్డు తీసుకుంటే మరల రెన్యువల్ చేసుకోవలసిన అవసరం లేదని, ఎంప్లాయిమెంటు కార్డు తీసుకున్న వారి వయస్సు 54 సం॥లు వచ్చే వరకు లేదా ప్రభుత్వ ఉద్యోగం వచ్చే వరకు చెల్లుబాటు అవుతుందని, ఇంతకుముందు ప్రతి మూడు సం॥లకొకసారి రెన్యువల్ చేసుకోవలసిన అవసరం ఉండేదని, ఒకవేళ అభ్యర్థి రెన్యువల్ చేసుకోకపోతే ఆ కార్డు ల్యాప్స్ అయి సీనియార్టి రద్దయిపోతుందని, కార్డు రద్దు కావడం వలన ఎంప్లాయిమెంటు ఎక్స్ చేంజ్‌లోని నమోదు చేసుకున్న వారి సంఖ్య కూడా తగ్గుతూ ఉండేదని, నిరుద్యోగుల గణన జిల్లా ఉపాధి కార్యాలయంలో అతి తక్కువగా నమోదు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

# విద్యా సంబంధిత కార్యకలాపాలను స్వచ్ఛంద సంస్థకు ఇవ్వడం నిషేధించాలి

*మహబూబాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త:*

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన విద్యా సంబంధిత కార్యకలాపాల నిర్వహణకు స్వచ్ఛంద సంస్థకు అప్పగించడం



నివారించాలని జిల్లా ఉపాధ్యాయ సంఘాల నాయకులు బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కె. శశాంకకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సంక బద్రీ నారాయణ (పిఆర్‌టియు) మాట్లాడుతూ ఇటీవల విద్యార్థులకు శిక్షణను ప్రభుత్వ నిధులతో, ప్రభుత్వ ఉపాధ్యాయులతో వందేమాతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన విద్యా సంబంధిత కార్యకలాపాల నిర్వహణకు ఒక స్వచ్ఛంద సంస్థకు అప్పగించడం విద్యా రంగానికి మంచిది కాదని, సమాంతర విద్యా శాఖగా వందేమాతరం ఫౌండేషన్ పనిచేయడాన్ని నివారించాలని కోరుతున్నారు. జిల్లాలోని అది కారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సహకారంతో సమిష్టిగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు లచ్చిరాం నాయక్, విష్ణువర్ధన్ రెడ్డి, కె. సుధాకరా చారి, ఈరు, ఎన్. భాస్కర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి పున:ప్రతిష్టాపన

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 16, ప్రభాతవార్త:*

జిల్లాలో వేదపండితుల సూచన మేరకు బొడ్రాయి పున:ప్రతిష్టాన జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 5, 2023 సంవత్సరంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఉదయం 9:27 ని॥లకు మేషలగ్న సుముహూర్తమున వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య యంత్ర విగ్రహ దేవతా బొడ్రాయి పున: ప్రతిష్టాపన జరుగుతుందన్నారు. కావున పట్టణ ప్రజలందరూ ఈ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.



# కేజీబీవి సమస్యలను పరిష్కరించాలి

## - టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్

*కురవి, నవంబర్ 16, ప్రభాతవార్త:*

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో సమస్యలను పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ డిమాండ్ చేశారు.




బుధవారం మండలంలోని నేరడ కేజీబీవి పాఠశాల ఎదుట ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబివిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మూడు అంచెల పోరాటాలు చేస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కాంట్రాక్టు పేరుతో ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండు చేశారు. ఈ నెల 26 న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ పూర్వరాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్, మండలాధ్యక్షులు గుండ్ల విజయ్ కుమార్, జిల్లా కౌన్సిలర్ దైద వెంకటేశ్వర్లు, సింగం మనోహర్, కడారి మల్లిఖార్జున్, గుగులోత్ వెంకన్న, బాలరాజు, వెంకటరాజు, పూర్ణచందర్, కిరణ్ కుమార్, సరస్వతి, కళ్యాణి, సునీత, సుహాసిని, వాణి, స్వరూప, శ్రావణి, పవిత్ర, విజయ, జ్యోతి, వసంతదేవి, భవిత, రాజేశ్వరి,పాల్గొన్నారు.

# ప్రజలను చైతన్యపరచడమే అరుణోదయ లక్ష్యం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 16, ప్రభాతవార్త:*

అనునిత్యం ప్రజలను చైతన్యపరుస్తూ అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య ముందుకు సాగుతుందని నాయకులన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ జిల్లా కార్యాలయంలో 6వ రాష్ట్ర మహాసభ గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం నాగన్న



మాట్లాడుతూ ప్రజల కోసం తమ గళాన్ని ఈ ప్రభుత్వాలకు వినిపిస్తూ పోరాటాలకు మార్గం చూపడం జరుగుతుందన్నారు. ఈ నెల 19, 20 తేదీలలో మహబూబాబాద్ జిల్లాలో జరుగబోవు 6వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల వెంకన్న, బండారు ఐలయ్య, ఎస్‌కె బాబన్న, హలావత్ లింగ్యానాయక్, సామ పాపయ్య, కుక్కముడి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు సమాజానికి దిక్సూచి

## డాక్టర్ పరికి పండ్ల అశోక్

*ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్*

సమాజంలోని రుగ్మతలను ఎత్తిచూపి , పరిష్కార మార్గాలను సూచించే జర్నలిస్టులు సామాజిక వైద్యులని జర్నలిస్టులు అరోగ్యంగా ఉంటేనే సమాజం అరోగ్యంగా ఉన్నట్లని ,సమాజానికి దిక్సూచిగా పనిచేసే ప్రతి జర్నలిస్టు అభినంద నీయుడని హోమియో పతిక్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ,జాతీయఅవార్డు గ్రహిత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. బుదవారంవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో జాతీయ పత్రికాదినోత్సవం సందర్బంగా జర్నలిస్టులకు అత్మీయ సన్మానం చేశారు . సందర్బంగా కాలానుగుణంగా వచ్చే వ్యాదులలో డెంగ్యూ,తదితర వైరల్ జ్వరాలు రాకుండా ఉండేందుకు ముందస్తుగా ఉచిత హోమియోపతి జర్మనీ మందులను జర్నలిస్టులకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్‌తో పాటు జర్నలిస్టు సంఘాలనాయకులు మద్దినేని గుట్టయ్య, చిత్తునూరి శ్రీను, శ్రీహరి చందూ తోపాటు ప్రింట్అండ్ ఎలాక్ట్రానిక్‌మీడియాప్రతినిదుల పాల్గోన్నారు.



## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# మహిళలు అర్ధికాభివృద్ధి చెందాలి

## జిల్లా మహిళా అభివృద్ధి అదికారిణి నర్మద

*ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్*

మగ్గం శిక్షణ పొందిన మహిళలు అర్థికంగా అబివృద్ధి చెందాలని జిల్లా మహిళాభి వృద్ధి అదికారి నర్మద కోరారు. జిల్లాకేంద్రంలోని వేల్పు సత్యం



కాలనీలో దైవకృప వెల్ఫేర్ సొసైటి అద్వర్యంలో నిర్వహించిన మగ్గం శిక్షణ బుదవారంలో ముగి యటంతో ఈ సందర్బంగా డిడబ్ల్యూఓ నర్మద మాట్లాడుతూ దేశా భివృద్ధిలో మహిళల పాత్ర కీలక మన్నారు.ప్రతి కుటంబం అర్ధికంగా ఎదుగు దలకు మహిళల కృషి ఉంటుందని తెలి పారు.శిక్షణ పొందినమహిళలకు వివిద బ్యాంకుల నుండి ముద్రలోన్లు ఇచ్చి ప్రోత్స హించడం జరుగు తుందని అన్నారు.ఈలోన్లు మెదటి విడతలో రెండవ విడితలో శిక్షణపొందిన వారితో పాటు రెండవ విడతలో శిక్షణ పొందుతున్న 60మందికి కూడా అవకాశం కల్పిస్తామని తెలిపారు .ఇంకా దైవ కృప వెల్ఫేర్ సొసైటి నిర్వాహకులు బానోత్ లోకేష్ మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి బ్యాంకునుండి రుణాలు వస్తాయని అర్ధికంగా వెనకబడిన మహిళలు టైలరింగ్ ,మగ్గం శిక్షణ పొంది ఉఫాది అవకాశాలు మెరుగు పరుచుకోవాలని కోరారు.మహిళల స్వయం ఉపాది కొరకు జిల్లాఅదికారులు సంపూర్ణ సహాయ సహకారాలు అంద చేస్తారని తెలిపారు.

**రెండవ విడత శిక్షణప్రారంభం**

దైవ కృప వెల్ఫేర్ సొసైటి అద్వర్యంలో బుదవారం రెండవ విడత టైలరింగ్,మగ్గం శిక్షణ ప్రారంబించారు .ఈ శిక్షణకూడా 45రోజులు ఉంటుందని అనంతరం డిఅర్‌డిఎ,యఫ.యం.యం సోషల్ సర్వీస్ సోసైటి సంస్థల శిక్షణ సర్టిఫికెట్ అందజేయడంజరుగు తుందన్నారు.ఈ కార్యక్ర మంలో డిడబ్ల్యూఓ సర్మదా,సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ నాగవాణి, సిడబ్ల్యూసి సభ్యుడు డేవిడ్ ,యప్.యం.యంకోఅర్డినేటర్ శ్రీకాంత్ ,డాక్టర్‌వీరన్న డాక్టర్ సూర్యకుమారి దైవకృప వెల్ఫేర్ నిర్వాహకులు బి లోకేష్‌లు పాల్గోన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పిఆర్‌టియు

*గార్ల, నవంబర్16 ప్రభాతవార్త:*

నిరంతరం ఉపాద్యాయులు ఎదుర్కోంటున్న సమస్యలను ప్రభుత్వం ద్వారా పరిష్కారం దిశగా పనిచేయడమే పిఆర్‌టియు ఏకైక లక్ష్యమని పిఆర్‌టియు జిల్లా అద్యక్షులు సంక బద్రినారాయణ అన్నారు. సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నతపాఠశాల, బాలికల ఉన్నతపాఠశాల, పుల్లూరు, మద్దివంచ, తదితర పాఠశాలలను సందరి ్శంచి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈసందర్బంగా బాలుర ఉన్నత పాఠశాలలో సంఘం నాయకులతో ఆయన మాట్లాడుతు రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్‌తో మరాద్యపూర్వకంగా కలిసి ఉపాద్యాయుల బదిలీలు, ప్రమోషన్లు విషయమై మాట్లాడి త్వరలోనే బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రీయ జరిగే విధంగా షెడ్యూల్ విడుదలకు కృషిచేస్తామన్నారు. జీఓ377లో జరిగిన పొరపాట్లను రాష్ట్రశాఖ ఆద్వర్యంలో సరిచేయించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన విజయవంతం చేసి సంఘం మరింత బలోపేతానికి ప్రతి ఒక్కరు విధిగా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం మండల ప్రధానకార్యదర్శి చింతనిప్పు రమేష్, జిల్లా, మండల బాధ్యులు నాగేశ్వరరావు, సురేందర్‌రెడ్డి, రాంప్రసాద్, సక్రాం, పద్మావతి, హరి, రాంబాబు, రమేష్, తదితరులున్నారు.



## మండల జర్నలిస్టులకు ఘన సన్మానం

పెద్దవంగర,నవంబర్ 16,(ప్రభాతవార్త)

మండలంలో జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సాయి గార్డెన్‌లో ఎస్ అండ్ టీ సిరి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు ,మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు ఎదునూరి శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిలుగా మండల అభివృద్ధి కమిటి చైర్మన్ రామచంద్రయ్య శర్మ, తెరాస మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య , గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి ,మండల నాయకులు జలగం శేఖర్ అధ్యక్షతన జర్నలిస్టులకు సన్మానించి మిఠయిలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు,ప్రభుత్వాలకు మధ్య వారధిగా జర్నలిస్టులు అందించే సేవలు గొప్పవని కొనియాడారు.ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉండి పని చేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి వారికి ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సధానందాం,భద్రయ్య చారి, బాలాజీనాయక్, సుధాకర్,వేణు,భాస్కర్,వల్లూరి మధు మాధిగా,మధు, రాజు,రామ్మూర్తి, యాకన్న,శ్రీనివాస్ ,నవీన్,భరత్,ఐలయ్య ,సతీష్,విక్రమ్,పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నర్సింహులపేట,నవంబర్ 16,(ప్రభాతవార్త)

రైతులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సదీ ్వనియోగం చేసుకోవాలని స్థానిక వైస్ ఎంపిపి జాటోతు దేవేందర్ అన్నారు.బుధవారం మండలంలోని ముంగిమడుగు,వంతడుపల గ్రామాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సెర్ప్ (ఐకేపి) ఆధ్వర్యంలో చేపట్టిన కొనుగోలు కేంద్రాలను ఎంపిఎం వీరయ్యతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ వరిధాన్యంనకు మద్దతు ధర ఎగ్రేడ్ దాన్యానికి రూ.2060,సాధరణ రకానికి రూ.2040కి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,తక్కువ ధరకు మధ్య ధళారులకు ఇచ్చి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ ఫోరం మండల అధ్యక్షులు గుగులోతు రవినాయక్,పకీరతండ సర్పంచ్ శంకర్,ముంగిమడుగు గ్రామవార్డు సభ్యులు దొంతు రాంమూర్తి,అరవ సైదులు,సిసిలు సమ్మయ్య,సత్యనారాయణ, బీముడు,నర్స య్య ,రాజ్యలక్ష్మి, గ్రామైఖ్య సంఘం సిఏ దొంతు శోభ,అధ్యక్షురాలు కొంరమ్మ,మహిళా సంఘం సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అటవీ హక్కు చట్టాన్ని నిరోధించాలి

తొర్రూరు, నవంబర్ 16, (ప్రభాతవార్త)

కేంద్ర ప్రభుత్వం అపార సంపదలను దోచుకోవటానికి ప్రవేశపెట్టిన నూతన అటవీ హక్కు విధానాన్ని నిరోధించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తరతరాలుగా అడవిని నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసి గిరిజనుల, పేదల జీవితాల్లో చీకట్లు నింపే కుట్ర జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపర్చిన 5వ అధికరణం 1/70 చట్టం, పిసా చట్టం, ఇలా అనేక చట్టాలు అడవిని, అడవి సంపదను, ఆ ప్రాంత ప్రజలను కాపాడే చట్టాలన్నింటిని తుంగలో తొక్కుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించుకొని ఆదివాసి ప్రాంతాలలో, మైదాన ప్రాంతాలలో సమన్వయ సమరశీల పోరాటాలకు ఈ నెల 21న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెంలో జరిగే మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి నవీన్, భూక్యా బాలు, లింగయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జనగామ టౌన్, నవంబరు16 (ప్రభాతవార్త :

సైబర్‌నేరాలపట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని లీడ్‌బ్యాంక్ మేనేజర్ శ్రీధర్ తెలిపారు. జాతీయ సమగ్ర అవగాహన కార్యక్రమం ద్వారా రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు బుధవారం జనగామ ఇండియన్ బ్యాంక్ ఆవరణలో సైబర్‌నేరాలు, ఫేక్‌కాల్స్ పట్ల కళాజాత ద్వారా అవగాహన కల్పించే విధంగా కళాజాత కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా లీడ్‌బ్యాంక్ మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ ఖాతాదారులు ఫేక్‌కాల్స్, ఫేక్‌న్యూస్‌పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. బ్యాంకుల పేర్లతో ఎటువంటి కాల్స్‌కానీ, వార్తలు వచ్చినా వెంటనే తమను సంప్రదించాలని సూచించారు. వినియోగదారులు సైబర్ నేరాల గురించి టోల్‌ఫ్రీ నంబర్ 1930తో పాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండయా టోల్‌ఫ్రీ నంబర్ 14448కి ఫోన్‌చేసి వివరాలు తెలుసుకోవాల్సిందిగా తెలిపారు. సైబర్ నేరాల విషయాలపట్ల బ్యాంకు ఖాతాదారులు మోసపోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని లేదంటే మన ఖాతాలో ఉండే డబ్బులను స్వాహా చేసుకుంటారనే అంశంపై పాటలు, మాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళాజాత ద్వారా ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లీడ్‌బ్యాంకు మేనేజర్ శ్రీధర్, బ్యాంకు మేనేజర్‌శ్రావణ్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ భావ్‌సింగ్, బ్యాంకు సిబ్బంది, కళాకారులు పాల్గొన్నారు.



## సివిల్ సప్లయ్ గోదాంను తనిఖీ చేసిన అధికారులు

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు16 (ప్రభాతవార్త :

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండలం రాజవరం గ్రామ పరిధిలోగల మీనాక్షి రైస్‌మిల్లులో రేషన్ బియ్యం రీసైక్లింగ్ జరుగుతున్నాయనే ఆరోపణలు రావడంతో టాస్క్‌ఫోర్స్, సివిల్‌సప్లయ్ అధికారులు మీనాక్షిమిల్లును, అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్‌లోగల సివిల్‌సప్లయ్ గోదాంను బుధవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా రైస్‌మిల్లులోని బియ్యాన్ని, సివిల్‌సప్లయ్ గోదాంలోని బియ్యాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా డీసీఎస్‌వో రోజారాణి మాట్లాడుతూ మిల్లులోని బియ్యం పరీక్షించగా అవి బియనయం కాదని తేలిందన్నారు. అదేవిధంగా సివిల్‌సప్లయ్ గోదాంలోని బియ్యం పరీక్షించడం జరిగిందని ఎటువంటి రీసైక్లింగ్ జరగలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ప్రభాకర్, ప్రత్యేకాధికారి లక్ష్మారెడ్డి, డీఎం సంధ్యారాణి, డీటీ లచ్చినాయక్, ఏఎం టెక్నికల్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## జర్నలిస్టులను సన్మానించిన మార్కెట్ చైర్మన్ రాజు

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు16 (ప్రభాతవార్త :

జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశానుసారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ జఫర్‌గఢ్, చిల్పూర్ మండలాలకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతోకీలకమైందన్నారు. అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటు నిత్యం ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా వారు పాటుపడుతారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ వల్లా చందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పెంతల రాజ్‌కుమార్, చిగురు సరిత, మార్కెట్ సిబ్బంది, జర్నలిస్టులు పాల్గొన్నారు.



## తెరాస పార్టీ ఆఫీస్ ఇన్‌చార్జిగా తాళ్లపల్లి ఎల్లయ్య

రఘునాథపల్లి, నవంబరు16 (ప్రభాతవార్త :

తెరాస మండల కార్యాలయ ఇన్‌చార్జిగా మల్లంపల్లి గ్రామానికిచెందిన సీనియర్‌నాయకులు తాళ్లపల్లి ఎల్లయ్యను నియమిస్తూ తెరాస మండల అధ్యక్ష, కార్యదర్శులు వారాల రమేష్‌యాదవ్, ముసిపట్ల విజయ్ బాధ్యతలను బుధవారం అప్పగించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు వారాల రమేష్‌యాదవ్ మాట్లాడుతూ భవిష్యత్ మనదేనని కష్టపడి పనిచేయండి రానున్న కాలంలో పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య నాయకత్వంలో నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ముక్క పరుశరాములు, మల్లేశం, మండల మహిళ అధ్యక్షురాలు తిప్పారపు మమత, మండల సీనియర్ నాయకులు సర్పంచ్‌లు ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.



## పల్లె దావఖానలకు వైద్యుల నియామకం

జఫర్‌గడ్, నవంబరు16 (ప్రభాతవార్త :

మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని పల్లె దావఖానలకు ముగ్గురు వైద్యులను ప్రభుత్వం నియమించడం జరిగిందని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాజు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ఆరు పల్లె దావఖానలకు అందులో మూడు పల్లె దావఖానలలో తిమ్మంపేటకు డాక్టర్ ఎ.స్వాతి, సురారంకు డాక్టర్ పి.వెంకటరమణ, తమ్మడపల్లి ఐ డాక్టర్ కె.జయప్రకాష్‌లను కొత్తగా ముగ్గురు వైద్యులు తమ విధులలో చేరినట్లు మండల వైద్యాధికారి తెలిపారు. ప్రజలు వైద్యశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## కెజిబివిల సమస్యలు పరిష్కరించాలి

*గూడూరు, నవంబర్ 16, ప్రభాతవార్త*

కస్తూర్బా విద్యాసంస్థలలో నెలకొని ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిపిటిఎస్ జిల్లా కార్యదర్శి మహబూబ్ అలీ డిమాండ్ చేసారు. సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని కస్తూర్బా గిరిజన బాలికల గురుకులాన్ని సందర్శించి భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెజిబివిలలో నెలకొని ఉన్న మౌలిక సమస్యలతో పాటు అందులో స్వల్ప వేతనంతో పని చేస్తున్న ఉపాధ్యాయుల సర్వీసులను రెగ్యులర్ చేసి పేసే ౭ళ్లు వర్తింపజేయాలన్నారు. కెజిబివిల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 26న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద టిపిఎఎఫ్ ఆధ్వర్యంలో చేపడుతున్న ధర్నా కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు సోమ రవితో పాటు సంఘ ప్రతినిధులు, కెజిబివి టీచర్లు పాల్గొన్నారు.



## జాతీయ కరాటేలో గూడూరు విద్యార్థి ప్రతిభ

### బంగారు, రజత పతకాల కైవసం

*గూడూరు, నవంబర్ 16, ప్రభాతవార్త*

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన బోడ మురళి కరాటే పోటీల్లో తన ప్రతిభను ప్రదర్శించి ఒకే సారి బంగారు, వెండి పతకాలను సాధించాడు. విద్యార్థి తండ్రి వెంకన్న తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ముంబాయిలోని అందేరా స్పోర్ట్స్ క్లబ్‌లో రెండు రోజుల క్రితం జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో మహబూబాబాద్ జిల్లా నుండి మురళి పాల్గొన్నాడు. ఈ పోటీల్లో కుంలే ఫైట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన మురళి బంగారు పతకం సాధించాడు. కటాస్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా మురళి నిర్వాహకుల నుండి మెడల్స్‌తో పాటు షీల్డులు అందుకున్నాడు. వివిధ రాష్ట్రాల నుండి అనేక మంది అభ్యర్థులు పాల్గొన్న ఈ పోటీల్లో జాతీయస్థాయి పతకాలు సాధించిన మురళిని స్థానికులు అభినందించారు. ట్రస్మా జోన్ అధ్యక్షుడిగా డాంగయ్య




## జర్నలిస్టులకు హెల్మెట్ల బహుకరణ

*కేసముద్రం, నవంబర్ 16, ప్రభాతవార్త*

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా బుధవారం నేషనల్ హ్యూమన్‌రైట్స్ మండల కమిటి ఆధ్వర్యంలో పట్టణంలో పత్రికా విలేకరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపా డివిజన్ అధ్య క్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ సమాజాభివృద్దిలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. ఈ సందర్భంగా తన స్వంత ఖర్చుతో మండలానికి చెందిన జర్నలిస్టులకు హెల్మెట్లు బహుకరించారు. శాలువాలతో సత్కరించారు. వార్తా సేకరణలో భాగంగా ద్విచక్రవాహనాలపై వెళ్లే జర్నలిస్టులకు రక్షణగా ఉంటుందనే ఉద్దేశ్యంతో పత్రికాదినోత్సవం సందర్భంగా హెల్మెట్లను బహుకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్‌రైట్స్ అసోసియేషన్ ప్రతినిధులు కొనకంటి మహేందర్‌రెడ్డి, పానుగంటి విష్ణువర్ధన్, సందీప్, సాధన్‌రెడ్డి, గోపా మండల అధ్యక్షుడు కూటికంటి మధు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గుగులోతు వీరు పాల్గొన్నారు.



## భోదన భోదనేతర సిబ్బందిని రెగ్యూలర్ చేయాలి

*గార్ల, నవంబర్16 ప్రభాతవార్త:*

కస్తూరిభాగాంధి విద్యాలయాలలో కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్న భోదన, భోదనేతర సిబ్బందిని రెగ్యూలర్ ఉపాధ్యాయులుగా, ఉద్యోగులుగా గుర్తించాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి కొమిరె ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెజిబివి సమస్యల సాధనలో భాగంగా టిపిటిఎఫ్ రాష్ట్రకమిటి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం స్థానిక కెజిబివి పాఠశాల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల మాదిరిగా వేతనాలను చెల్లించాలని, సెలవు నిబంధనలు రూపొందించి రెగ్యూలర్ ఉపాధ్యాయుల మాదిరిగా సెలవులు ఇవ్వాలన్నారు. సమానపనికి సమాన వేతనం, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలను పెంచాలని, నీరు, విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈనెల26న జిల్లా కలెక్టర్ కార్యలయం ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకఅధికారిణి పి.లలితాలీల, ఉపాద్యాయులు రజిత, అపర్ణ, ముత్తమ్మ, నాగమణి, విజయ, స్వరూప, బాయమ్మ, హైమావతి, రమాదేవి, సంఘం మండల ప్రధాన కార్యదర్శి జి.బాలాజీ, కార్యవర్గ సభ్యులు పి.వెంకటరెడ్డి, భోదనేతర సిబ్బంది, తదితరులున్నారు.




## గిరిజనుల హక్కులను కాలరాసే చట్టాలను వెనక్కి తీసుకోవాలి

*గార్ల, నవంబర్16 ప్రభాతవార్త:*

కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన అటవీహక్కుల సంరక్షణ గిరిజనుల హక్కులను కాలరాసే చట్టాలను వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. స్థానిక పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, పోడుభూములకు పట్టాలు ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలని, తీసుకున్న రుణాలను ఒకేదఫాలో మాఫిచేయాలని, ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని పలుఅంశాలను తీర్మానం చేయడం జరిగిందన్నారు. అటవీహక్కుల సంరక్షణ 2022 నియమాలను వ్యతిరేకిస్తు ఈనెల 21న భద్రాద్రికొత్తగూడెంలో నిర్వహించే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి మట్టపల్లి వీరభద్రం, సూత్రపు మనోహర్, నాయకులు వి.సక్రు, సిద్దబోయిన మంగయ్య, సర్వయ్య, మాన్య, భద్రాజీ, వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.



## ట్రస్మా జోన్ అధ్యక్షుడిగా జోగు డాంగయ్య

*కేసముద్రం, నవంబర్ 16, ప్రభాతవార్త*

ట్రస్మా జోన్ అధ్యక్షుడిగా లాల్‌బహదూర్ స్కూల్ కరస్పాండెంట్ జోగు డాంగయ్య ఎన్నికయ్యారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని లాల్‌బహదూర్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన ట్రస్మా జిల్లాస్థాయి సమావేశంలో జోన్ ఎన్నికలు నిర్వహించారు. కేసము ద్రం, గూడూరు, నెల్లికుదురు, ఇనుగుర్తి మండలాలను కలిపి ఒక జోన్‌గా ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా డాంగయ్య, కార్యదర్శిగా నెల్లికుదురుకు చెందిన జి.ఆదిరెడ్డి, కోషాధికారిగా చెట్లముప్పారంకు చెందిన కె.శ్రీనివాసులను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు కె.శంభారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి ప్రతినిధులు పింగిలి శ్రీనివాస్, జయప్రకాష్, చిర్ర యాకాంతం, మొడెం రవీందర్, గంజి వీరేందర్‌రెడ్డి, బి.మల్లారెడ్డి, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



## సోమన్న ఆలయంలో సీఐ విశ్వేశ్వర్ ప్రత్యేకపూజలు

*పాలకుర్తి, నవంబరు16 ప్రభాతవార్త :*

కార్తీకమాసం సందర్భంగా పాలకుర్తిలోని స్వయంభు శ్రీ చండికా సమేత



సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను ఆలయ సిబ్బంది, అర్చకులు ఘనంగా సత్కరించారు. ఆయన వెంట ఎస్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పార్టి అండగా నిలుస్తుంది

*గార్ల, నవంబర్16 ప్రభాతవార్త:*

కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందిన మండల పరిధి గోపాలపురం గ్రామానికి చెందిన కాంగ్రేస్‌పార్టి యువజన నాయకులు చింత కోటేష్ తండ్రి రామనాథం పార్థివదేహన్ని కాంగ్రేస్‌పార్టి ఆద్వర్యంలో ప్రజాప్రతినిధులు, సీనియర్‌నాయకులు, కార్యకర్తలు సొంతనివాసంలో సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు రామనాథం మృతిచెందడం బాధాకరమైన విషయమని, బాదిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి పార్టి ఎల్లవేళల అండగా ఉంటుందని అధైర్య పడవద్దని మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో కామేపల్లి జడ్పిటిసి ప్రవీణ్‌నాయక్, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి, గోపాలపురం ఎంపిటిసి ధనియాకుల రాజకుమారి, మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, కామేపల్లి మండల అద్యక్షులు గింజల నర్సింహరెడ్డి, మండల మహిళా నాయకురాలు శంషాద్‌బేగం, నాయకులు ఎర్రగడ్డ శ్రీనివాస్, గోసు నగేష్, గోసుకోటేష్, హరష్, కొప్పుల ఉపేందర్, హన్మంతరావు, చిన్న, నాగయ్య, తదతరులున్నారు.



# దళిత బంధు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి



### జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా

**భూపాలపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త**

దళితబంధు లబ్ధిదారులు లాభదాయకమైన యూనిట్లను ఎంపిక చేసుకునే విధంగా సంపూర్ణ అవగాహన కలిగించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రగతిభవన్‌లోని సమావేశ మందిరంలో దళితబందు సలహాదారు వి లక్ష్మారెడ్డితో కలసి సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా సమావేశ మందిరంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 500 లబ్ధిదారులకు పథకం అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, భూపాలపల్లి జిల్లాలో దాదాపు 800 మందికి పథకం అమలు చేస్తామని తెలిపారు. రాబోయే పథకం యూనిట్ల ఎంపిక సమయంలో రవాణా రంగానికి చెందిన యూనిట్లను గణనీయంగా తగ్గించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతమైన ఇతర రంగాల దళితబందు ఉదాహరణలను విస్కృత ప్రచారం చేయాలని, ఇతర జిల్లాల అధికారుల సమన్వయంతో డిపిఆర్‌లు తయారు చేసి పని చేయాలని సూచించారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రపంచ వ్యాప్తంగా ఆదాయాలు తగ్గిపోతున్న నేపద్యంలో పెద్దపెద్ద కంపనీలు తమ ఉద్యోగాలను తొలగిస్తున్నాయని, అటువంటి క్లిష్ట పరిస్థితులలో సైతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసు_న్న దళితబందు పథకంను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దళితబందు సలహాదారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్ష నిర్వహించుటకు యాప్ రూపొందించి రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలిచిందని ప్రశంసించారు. వ్యవసాయ శాఖ ఫుడ్ ప్రాసెసింగ్‌లో జిల్లాలో మంచి అవకాశాలు ఉన్నాయని, పాల ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉందని, హార్టీకల్చర్, మత్స్యశాఖ సంబందిత యూనిట్లను ఏర్పాటు చేయటం వలన మంచి మార్కెట్ అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో ఈడి ఎస్సీ కార్పోరేషన్ వెంకటేశ్వర్‌రావు, డిఆర్‌డిఏ పిడి పురుషోత్తం, జడ్పీ సీఈఓ రఘువరన్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం

### జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త:**



అనునిత్యం ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శ్రమిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా జర్నలిస్టులు నిలుస్తున్నారని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జర్నలిస్టులను అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారానికి చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో మూల స్థంభాలుగా నిలుస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కావాలి

### కేయూ వీసీ ఆచార్య టి.రమేష్

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు16 ప్రభాతవార్త :**

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కావాలి అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ క్రీడాప్రాంగణంలో రెండురోజుల కాకతీయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజియేట్ అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించి అనంతరం క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. ప్రతీ క్రీడాకారుడు అట్టి కృషి చేయాలని, విశ్వవిద్యాలయం పేరు ప్రతిష్టలను పెంచాలని, మానసిక ఆరోగ్యంతోపాటు శారీరక ఆరోగ్యంకూడా ముఖ్యం అని అన్నారు. నేడు జరిగిన మహిళల 1500మీటర్ల పరుగు పందెం పోటీలో విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల ఎం కావ్య మొదటిస్థానం, ఖమ్మం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్‌కుచెందిన షైక్ సమ్రీన్ రెండవ స్థానం, మూడవస్థానంలో మంచిర్యాల్ సీవి.రామన్ కళాశాలకు చెందిన జె.హాని, పురుషుల 1500మీటర్ల పరుగుపందెం పోటీలో ఖమ్మం ఎస్ఆర్ అండ్‌బిజీఎన్ఆర్‌కు చెందిన వి.రాజు, వి.జ్ఞానేశ్వర్ మొదటి, రెండవ స్థానంలో ఉండగా ఆదిలాబాద్ మహర్షి డిగ్రీ కాలేజికి చెందిన ఎస్.వంశీ ఉన్నారు. వందమీటర్ల పురుషుల పరుగుపందెంలో మంచిర్యాల వికాస్ డిగ్రీ



కాలేజికి చెందిన పీఎస్ అభిలాష్ మొదటిస్థానం, మర్రిపెడ కు చెందిన బి.రాము, బి.అనిల్ రెండవ, మూడవస్థానంలో ఉన్నారు. అదేవిధంగా వందమీటర్ల మహిళ పరుగుపందెంలో ఖమ్మంకు చెందిన వి.సంధ్య మొదటిస్థానం, ఆదిలాబాద్ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలకు చెందిన కె.జంగాబాయి రెండవస్థానం, మూడవస్థానంలో ఖమ్మంకు చెందిన టి.శ్రీవిధ్య ఉన్నట్లు క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సవితాజ్యోత్స్న, ఆచార్య వి.రమేష్‌రెడ్డి, జి.సునీల్‌రెడినడ, డాక్టర్ సురేందర్, డాక్టర్ వెంకన్న, సోమన్న, రవీందర్, కిరణ్‌కుమార్, పి.భాస్కర్, టి.శ్రీదేవి పాల్గొన్నారు. ఉమ్మడి మూడు జిల్లాల నుంచి 300మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు ఆచార్య సురేష్‌లాల్ తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజిని సందర్శించిన కలెక్టర్



**భూపాలపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజిని బుధవారం జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా సందర్శించారు. డిసెంబర్, జనవరి నెలలో కళాశాలకు నాక్ గుర్తింపు నిమిత్తం ప్రత్యేక బృందం వస్తున్న సందర్భంగా కాలేజిలో అవసరమైన అదనపు సదూపాయాల కల్పనకై ఏర్పాటు చేసిన సమావేశంకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో మౌలిక సదూపాయాల కల్పన గురించి విద్యా సంబందిత అంశాలపై ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యాంప్రసాద్ మరియు అద్యాపక బృందంతో చర్చించి పరిష్కారం కొరకై సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# కదిలిన అధికార యంత్రాంగం




**నల్లబెల్లి, ప్రభాతవార్త:**

బుధవారం వార్త పత్రికలో ప్రచరితమైన ఓ పక్క అభివృద్ధి పనులు మరోపక్క రోడ్ల విద్వంసం అనే కథనానికి స్పందించిన సంబంధిత రోడ్లు భవనాల శాఖ పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు బుదవారం స్పందించి వెంటనే మండల కేంద్రంలోని రోడ్డు విస్తరణ పనుల కోసం వస్తున్న భారీ వాహనాలు మండలంలోని నందిగామ, లెంకాలపల్లి మీదునుండి రాకుండా నియంత్రించి ములుగు మండలం మహ్మద్‌గౌస్‌పల్లి, అడవిమల్లంపల్లి, నల్లబెల్లి మండలంలోని బోల్లోనిపల్లి, శనిగరం జాతీయ రహదారి నుండి ఈ భారీ వాహనాలను మల్లించారు. మరోమారు

## భారీ వాహనాలను జాతీయ రహదారికి మళ్లింపు

## అభినందించిన రెండు గ్రామాల ప్రజలు

గ్రామాలకు సంబందించిన ప్రధాన రహదారుల వెంట భారీ వాహనాలు నడిపినట్లయితే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని సంబంధిత అధికారులు గుత్తేదారులను హెచ్చరించారు. వార్త పత్రికలో ప్రచరితమైన కథనానికి కదిలిన అధికార యంత్రాంగానికి సంబందించిన విషయంపై మండలంలోని లెంకాలపల్లి, నందిగామ గ్రామాల ప్రజలు ప్రభాతవార్తను అభినందించారు.

# 'జన్ జాతీయ గౌవర దివస్' లో పీఓ అంకిత్



**ఏటూరు నాగారం, నవంబర్ 16 ,ప్రభాతవార్త:**

స్థానిక ఐటీడీఏ ద్వారా ఈనెల 15 నుంచి 17 వరకు జరిగే జన్ జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో బుధవారం కొమరం భీం స్టేడియంలో గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మరియు గిరిజన కళాకారులచే నిర్వహించిన జానపద పాటలు, నృత్యాలను పీవో అంకిత్ వీక్షించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, ఎస్‌వో రాజ్ కుమార్, ప్రభాకర్ , తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు లక్ష్యంవైపు గురిపెట్టాలి

### జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

**శాయంపేట, నవంబరు16 ప్రభాతవార్త :**

సాంఘిక సంక్షేమ గురుకుల ఆశ్రమ పాఠశాల ఆవరణలో హన్మకొండ జిల్లా బాలల పరిరక్షణ హక్కుల కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలల హక్కుల -చట్టాలపై అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్పీచైర్‌పర్సన్ గండ్రజ్యోతి పాల్గొన్నారు. ఈసందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకుని రావాలని కోరారు. జీవితంలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. మంచిగా స్థిరపడిన అనంతరం పెళ్లిల్లు చేసుకోవాలని సూచించారు. 18సంవత్సరాలలోపు బాలికలు 21సంవత్సరాలలోపు బాలురు పెళ్లి చేసుకోకూడదని, బాల్యవివాహాలు వలన కలిగే అనర్థాల గురించి లైంగిక వేదింపుల గురించి ఉదాహరణలతో వివరించారు. బాలలు అత్యవసర పరిస్థితుల్లో జాతీయస్థాయిలో పిల్లల రక్షణకోసం 1098 ఉచిత ఫోన్ నంబర్ 24గంటలు పనిచేస్తుందన్నారు. బాలల హక్కుల గురించి ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చునని, భయపడాల్సిన అవసరం లేదని, సమాచారం ఇచ్చిన వారిపేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. పిల్లల హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



అనంతరం పిల్లలు చేసిన పలు సామాజిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న గ్రంథాలయాన్ని ప్రారంభించారు. కొప్పుల గ్రామానికిచ ఎందిన రమేష్‌కు సీఎం సహాయ నిధి ద్వారా రూ.25వేల విలువైన చెక్కును అందచేశారు. ఆశ వర్కర్లకు యూనిఫామ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడినడ, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నందం, మండలపార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అనిల్ చందర్‌రావు, కోఆర్డినేటర్ కృష్ణమూర్తి, నోడల్ కోఆర్డినేటర్ ఇక్బాల్‌పాషా, సీడీపీవో భాగ్యలక్ష్మి, ప్రవీణ్‌కుమార్, సఖి అడ్మిన్ హైమవతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునిత, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.